

చెక్కును అందజేస్తున్న కలెక్టర్ కోటేశ్వరరావు

మోగిన డప్పుల దరువు

- ఉత్సాహంగా కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ ప్రారంభం - వివక్షకు వ్యతిరేకంగా మార్మోగిన నినాదాలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్/కలెక్టరేట్

కర్నూలు నగరంలో డప్పుల దరువులతో మోత మోగింది. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ముందుగా కర్నూలు నగరంలోని కిసాన్ ఘాట్ నుంచి వేలాది మందితో మహా ప్రదర్శన చేపట్టారు. కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విచ్చేసిన కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. ఈ మహా ప్రదర్శనలో డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు కె.రాధాకృష్ణన్, జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, ఆంధ్ర మాల్యాద్రి, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవ సహాయం, ఆనంద్ బాబు, జిల్లా మాజీ అధ్యక్షులు కె.సురేష్ కుమార్‌తో పాటు ఆయా జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రదర్శనలో డప్పు కళాకారులు డప్పులు వాయిస్తూ ముందుకు సాగారు. కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు చేతులు పైకి జోడించి ఈ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని, కుల విక్షతను రూపుమాపేందుకు పూనుకుంటున్నట్లు ప్రతిజ్ఞ బూని ముందుకు సాగారు. 'ఇక చెల్లదు... ఇక చెల్లదు... కుల వివక్షత.. పోరాడతాం కుల వివక్షత అంతమయ్యే వరకు.. భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాలి.. సహించేది లేదు దళితులపై దాడులు దౌర్జన్యాలను' అంటూ నినదించారు. రాజ్‌విహార్ కూడలిలో ఐద్వా ఆధ్వర్యంలో కెవిపిఎస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతినిధులకు పూలు చల్లి స్వాగతం పలికారు. రాష్ట్ర నాయకులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, జిల్లా నాయకులు అరుణ, సుజాత, శ్యామల, ఉమాదేవి, కెఎస్.పద్మ, ఇతర నాయకులు వారికి స్వాగతం పలికారు. పెద్ద పార్కు రోడ్డు కూడలిలో ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో పూల వర్షంతో ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఆవాజ్ నాయకులు పి.ఇక్బాల్, మహ్మద్ షరీఫ్, ఇస్మాయిల్, ఇంతియాజ్, మహబూబ్ బాషా, చోటు భాయ్, గని ఖాన్, శాలి బాష కెవిపిఎస్ నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. ర్యాలీలో పాల్గొన్న వారికి మంచినీటి ప్యాకెట్లను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గురు శేఖర్, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెఎన్.శేషయ్య కోట్ల సర్కిల్ వద్ద అందజేశారు. ర్యాలీ అంబేద్కర్ కూడలి వరకు సాగింది. నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మధ్యాహ్నం తరువాత గోల్డెన్ ఫంక్షన్ హాలులో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.రాజగోపాల్ పతాకావిష్కరణ చేశారు. సంతాప తీర్మానాన్ని కృష్ణ మోహన్ ప్రవేశపెట్టారు. డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాస రావు ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం కార్యదర్శి నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి ప్రవేశపెట్టారు. మహాసభ అధ్యక్ష వర్గంగా రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, జి.నటరాజ్, ఎమ్‌డి.ఆనంద్ బాబు, బి.లక్ష్మి వ్యవహరించారు.

నగరంలో మహా ప్రదర్శన నిర్వహిస్తున్న కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు. ఇన్‌సెట్లో డప్పుల కొడుతున్న

మతోన్మాదం రాజ్యమేలుతోంది

అభివాదం చేస్తున్న నాయకులు

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి

దేశంలో మతోన్మాదం రాజ్యమేలుతోందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి విమర్శించారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... మనుస్మృతిని అమలు చేస్తా ఉంటే చూస్తూ ఊరుకోకూడదని తిరగబడి ప్రశ్నించిన హక్కులను కాపాడుకోగలమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ అమలు చేసే విధంగా, బడ్జెట్ కేటాయించే విధంగా భూమి కోసం తమ వాటా కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాజిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాస రావు

పూలే, అంబేద్కర్ ఆశయాలతో ముందుకు

- కెవిపిఎస్ ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ

పూలే, అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే విధంగా కెవిపిఎస్ కృషి చేస్తోందని కెవిపిఎస్ ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సమస్యలు

పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. దళితులకు చదువు, ఉద్యోగం, గౌరవం లేని స్థితిలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, దళితులను అణిచివేస్తే ముందుకు సాగలేమని, ఆత్మగౌరవం లేని జీవితాలు మనకెందుకని ప్రశ్నించారు. హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తోందని విమర్శించారు.

నియంతలా మోడీ

- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప

మోడీ దళితులే కాదు భారతదేశంలో ప్రతి మనిషి ఏ బట్ట కట్టాలి, ఏ తిండి తినాలి, ఎలా జీవించాలి అనే విషయాలను ఆదేశాలు చేస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప విమర్శించారు. నూతన విద్యా విధానాన్ని అమలు చేసి విద్యను కాషాయీకరణ చేస్తున్నారని తెలిపారు. దళితులు అన్ని రకాలుగా వివక్షకు గురవుతున్నారని చెప్పారు. గుంతలు తీసేవారు, చర్మకారులు, డప్పు కళాకారులు ఇలా అన్ని రకాల సంఘాల వారు ఐక్యంగా పోరాటాలు చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఐద్వా రాష్ట్ర నాయకులు పి.నిర్మల మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా దళితులు అణగారిన వారుగానే ఉంటున్నారన్నారు. దళితులను పాలకులు ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నాని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య వారసులుగా పోరాటాలు చేసి దళితులపై, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రతిఘటించి దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించకపోతే అంతు చూస్తామంటూ హెచ్చరికలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అలరించిన కళా ప్రదర్శనలు

కెవిపిఎస్ నాలుగో రాష్ట్ర మహాసభల సందర్భంగా అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన 'నృత్య రూపకం కుల వ్యవక్ష వ్యతిరేక పూర్వక సంఘం', 'అమ్మ నే ముందే చెబుతున్నా రేగిన గుండెల బాధమ్మ' అనే నృత్య గీతాలు ఆకట్టుకున్నాయి. వీటితోపాటు 'నా చెమట చుక్క నా సెమట చుక్క అంటరానిదంటే అగ్గి మండే నా సమట సుక్క', 'పాడరా నీ మాట పాటగా..' అనే నృత్య కళారూపాయలు సభికులను ఆకట్టుకున్నాయి. ప్రజానాట్యమండలి నాయకులు సుంకన్న, బసవరాజు, రాజు, ఆశన్న, సుబ్బరాయుడు, బతుకన్న, వెంకటేశ్వర్లు, బజారి, లోకేష్, నోమేశ్వరి పాల్గొన్నారు.

పాటలు పాడుతున్న పిఎన్ఎం కళాకారులు

రైతులకు వడ్డీ రాయితీ

- కలెక్టర్ కోటేశ్వరరావు

- వైఎస్ఆర్ సున్నా వడ్డీ కింద రూ.13.44 కోట్లు, రూ.9 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ జమ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

పంట రుణాలపై వడ్డీ భారం రైతుపై పడకుండా ప్రభుత్వం వడ్డీ రాయితీని అందిస్తోందని కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ, ఇన్‌పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. కర్నూలు నగరం నుంచి కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 56,677 మంది రైతులకు రూ.13.44 కోట్ల వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ, 44,416 మంది రైతులకు రూ.9 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ, మొత్తం 1,01,093 మంది రైతులకు రూ.22.44 కోట్లు జమ చేసిందని తెలిపారు. అనంతరం కలెక్టర్, డిసిసిబి ఛైర్మన్ మహాలక్ష్మి తదితరులు రూ.22.44 కోట్ల మెగా చెక్కును రైతులకు అందించారు. ఎపిఎంఐపి పీడీ ఉమాదేవి, ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, ఎల్‌డిఎం వెంకట నారాయణ, జిల్లా హార్టికల్చర్ అధికారి ఆంజనేయులు, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, ఎడిలు, ఎఒలు, రైతులు పాల్గొన్నారు.

వారానికో స్కూల్‌కు వెళ్లాలి

- స్పందనలో కలెక్టర్

వారానికో స్కూల్‌కు వెళ్లి జగనన్న గోరు ముద్ద అమలును తనిఖీ చేయాలని కలెక్టర్ కోటేశ్వరరావు జిల్లా అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఒలను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జెసి రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు హాజరయ్యారు. బాధితుల నుంచి వినతుల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల్లో జగనన్న గోరు ముద్దతో పాటు మౌలిక వసతులు, బోధన సిబ్బంది పనితీరును కూడా పరిశీలించాలని సూచించారు. చాలా మండలాల్లోని సచివాలయాల్లో దరఖాస్తు తీసుకోవాలా వద్దా అనేది విఆర్ఒ నిర్ణయం మీదనే ఆధారపడి ఉంటుందనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. తహశీల్దార్లు ఈ అంశంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

సీమ గొంతును వినిపించాలి

- ప్రజల ఆకాంక్ష మేరకే మూడు రాజధానులు

- కర్నూలులో డిసెంబర్ 5న భారీ బహిరంగ

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

ప్రాంతీయ అసమానతలకు వ్యతిరేకంగా సీమ ప్రజలు తమ గొంతును బలంగా వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని కెఎస్ఆర్ గార్డెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, మంత్రి గుమ్మనూరు జయరాం, రాయలసీమ కోఆర్డినేటర్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డితో కలిసి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .. రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానం వల్ల ప్రాంతీయ అసమానతలు చోటుచేసుకునే దిశగా నిర్ణయాలు జరిగాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన స్వార్థం కోసం 33 వేల ఎకరాల సాగు భూమిని అమరావతి పేరుతో ఎడారిగా మార్చారన్నారు. భూ మాఫియాకు చంద్రబాబు నాయుడు నాయకుడని విమర్శించారు. శివరామకృష్ణ కమిటీ నివేదికను బుట్ట దాతలు చేశారన్నారు. ప్రాంతీయ అసమానతలను రూపు మాపే దిశగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర సమగ్ర అభివద్ధి లక్ష్యంగా అభివృద్ధి వీకేంద్రీకరణ వైపు అడుగులు వేస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మూడు రాజధానుల ఏర్పాటు నిర్ణయానికి మొగ్గు చూపారన్నారు. దీనికి అనుగుణంగా ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ప్రజా చైతన్యాన్ని ప్రేరేపిస్తూ ఎక్కడికక్కడ అభివృద్ధి వికేంద్రీకరణ జెఎసి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆ దిశగానే ఇటీవల తిరుపతిలో భారీ బహిరంగ సభను నిర్ణయించామని ఇది ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిందన్నారు. డిసెంబర్ 5న కర్నూలు నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో మరో భారీ బహిరంగ సభను లక్షలాదిమందితో చెప్పారు. ప్రతి ఒక్కరూ బాహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎంపీలు డాక్టర్ సంజీవ్ కుమార్, పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎం.ఎ.హఫీజ్ ఖాన్, జరదొడ్డి సుధాకర్, ఆర్థర్, కాటసాని రామిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, మేయర్ రామయ్య, వైసిపి రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి, సిహెచ్.మద్దయ్య పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

మనభూమి మనభవిష్యత్తు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జె.రఘుబాబు, కె.మోహన్ తదితరులు

భూమిని కాపాడుకోకపోతే మనిషి మనుగడే ప్రశ్నార్థకం

-సాహితీస్రవంతి రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్

మితిమీరిన క్రిమిసంహారకాల వినియోగంతో పర్యావరణానికి తీవ్రమైన ముప్పువాటిల్లడమే కాక మానవుని మనుగడే ప్రశ్నార్థకమౌతుందని సాహితీస్రవంతి రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు అన్నారు. గురజాడ అప్పారావు 107వ వర్ధంతి సభల్లో భాగంగా సోమవారం లలితకళాసమితిలో మన భూమి మన భవిష్యత్తు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సాహిత్యమంటే కవిత్వమూ..కథ..నవల నాటకమొక్కటే కాదని ప్రతీ అంశాన్ని అక్షరరూపంలో అక్షరీకరించడమేనన్నారు. పెనుకొండకు చెందిన సాహితీస్రవంతి నాయకుడు కొత్తఒరవడికి శ్రీకారం చుట్టాడని భూమి, భూమిని నమ్ముకున్న రైతు, వ్యవసాయంలోని సంక్లిష్టతలు చెప్పడం అరుదైన విషయమన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో రైతుల బతుకులే అగమ్యగోచరంగా మారాయన్నారు. ఈ పుస్తకం వర్తమాన పరిస్థితుల్లో అనివార్యమైనదనిగా భావిస్తున్నామన్నారు. వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సంక్షోభాలకు కారణం పాలకులేనన్నారు. సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ సభాధ్యక్షతన జరిగిన ఈ సభలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెన్ శేషయ్య, సాహితీస్రవంతి నగర నాయకులు డి.పార్వతయ్య, బసయ్య, పఠాన్ సుల్తాన్ ఖాన్, హేతువాదసంఘం రాష్ట్ర కార్యదర్శి పెరికల రంగస్వామి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన పత్తికొండ ఎంపిపి

ప్రజాశక్తి-పత్తికొండ

తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలోరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని సోమవారం పత్తికొండ ఎంపిపి నారాయణ దాసు మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రెడ్డిని పత్తికొండ అబివృద్ధికి తోడ్పడాలని కోరినట్లు తెలిపారు. పత్తికొండ వెనుకబడిన ప్రాంతం కాబట్టి పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పత్తికొండకు వచ్చి టమోటా రైతులకు శుభవార్త తెలియజేస్తారని తెలిపారు.

విఆర్ఒల సంఘంలో చీలిక తెస్తే సహించం

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కొంతమంది గ్రామ రెవెన్యూ అధికారుల సంఘంలో చీలిక తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్థసారథి , సూర్య బాబు , గౌరవాధ్యక్షుడు రాముడు, జిల్లా నాయకులు మద్ది లేటి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పొదుపు భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నందికొట్కూరు మండలంలో పనిచేస్తున్న విఆర్ఓ మౌలి బాష ఇతర నాయకులు భూపతి రాజు రవీంద్ర రాజు అప్పల్ నాయుడులు రాష్ట్ర నాయకులు అని చేలామణి అవుతూ వీఆర్వోలను తప్పుదోవ పట్టిస్తే సహించేది లేదన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో విఆర్వోలకు ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

కెడిసిసిబిలో అమృత్ డిపాజిట్ పథకం ప్రారంభం

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

అమృత్ డిపాజిట్ పథకాన్ని ప్రారంభిస్తున్న మహాలక్ష్మి

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, కర్నూలు ప్రధాన కార్యాలయంలో నూతన "అమృత్ డిపాజిట్ పథకం "868" రోజులకు సినియర్ సిటిజన్ కు 8.10శాతం వడ్డీరేట్, 60 సంవత్సరాలలోపు వారికి 7.50శాతం వడ్డీ వర్తించే పథకాన్ని పర్సన్ ఇంచార్జ్ కమిటీ అధ్యక్షులు ఎస్.మహాలక్ష్మీ , జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ముఖ్యకార్యనిర్వహణ అధికారి పి రామాంజనేయులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం నందు ప్రజలు తమ సొమ్మును డిపాజిట్ చేసి అత్యధిక వడ్డీని పొందాలన్నారు. ఈ డిపాజిట్ సొమ్ము జిల్లావాసులు ఆర్థిక అభివద్ధికి తోర్పడుతుందన్నారు. ఇలాంటి నూతన "అమృత్ డిపాజిట్ పథకం ద్వారా విరివిగా డిపాజిట్లు సేకరించే ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఈ డిపాజిట్ పథకం ఈనెల 29 నుంచి డిసెంబర్ 28 వరకు ఒక నెలపాటు అమలులో ఉంటుందన్నారు.

సామాజిక ఉద్యమకారుడు పూలేకు ఘన నివాళి

పూలేకు సజ్జల రామకృష్ణారెడ్డి, గుమ్మనూరు నివాళి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని కర్నూలు బిర్లాగేట్, కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయా పార్టీ కార్యాలయాల్లో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, డిప్యూటీ సిఎం అంజద్‌బాషా, మంత్రి గుమ్మనూరు జయరాం, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్, రాయలసీమ కోఆర్డినేటర్ అమర్‌నాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు హఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, నగర మేయర్ రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే జె.సుధాకర్, ఎమ్మెల్సీలు, కర్నూలు నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, నగర కార్పొరేటర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసిపి జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

డిఎస్ఎంఎం, కెవిపిఎస్ ఘననివాళి : డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కెవిపిఎస్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, ఎపి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్ర మాల్యాద్రి, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పూల్ ఆశయాలను కొనసాగిస్తామని , సామాజిక ఉద్యమాలు వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

బడుగు వర్గాల ఆశా జ్యోతి జ్యోతిరావుపూలే

కర్నూలు హాస్పిటల్ : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. 30 వ వార్డ్ కార్పొరేటర్ కాశపోగు జయరాముడు ఆధ్వర్యంలో శరీన్ నగర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే 132 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కాటసాని

పూలేకు నివాళి అర్పిస్తున్న గౌరు దంపతులు

పూలేకు నివాళి అర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, జాన్ వెస్లీ, ఆంధ్రమాల్యాది, ఆనంద్‌బాబు

రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహిళలు చదివి ఎదగాలి

కర్నూలు కార్పొరేషన్: మహిళలు చదివి ఎదగాలని డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క అన్నారు. కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే వర్థంతిని నిర్వహించారు. ముందుగా డిప్యూటీ లైబ్రేరియన్ వి.పెద్దక్క ,రిటైర్డ్ టీచర్ కేశవాచార్యులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పూలే జీవితం ఆదర్శం: గౌరు దంపతులు

కర్నూలు హాస్పిటల్ : మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కొనియాడారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కల్తీ పత్తి విత్తనాలు సాగు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట తెలుగు రైతు విభాగం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం సమీపంలో ధర్నా చేశారు. ఈ ధర్నాలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు జడ్‌పి మాజీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ మాట్లాడారు. రైతులను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వడం లేదన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ కూడా సరిగ్గా చెల్లించడం లేదన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయడం లేదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతు విభాగం జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి, ఆదిశేషరెడ్డి, లక్ష్మీనారాయణ వెంకటేష్ పాల్గొన్నారు.

తోపుదుర్తిదిష్టి బొమ్మని దగ్ధం

నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తోపుదుర్తి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఐటిడిపి కర్నూలు నియోజకవర్గ అధ్యక్షుడు మంద అఖిల్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న, తెలుగు మహిళా కార్యదర్శి చంద్రకళ బాయి, కర్నూలు నియోజకవర్గ ఐటిడిపి సభ్యులు సాహిల్ , అజయ్ , ఆనంద్ , మురళి , సాయి పాల్గొన్నారు.

వై కొట్టాలలో తాగునిటీ మోటార్ చోరీ

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలోనీ వై కొట్టాలలో గ్రామానికి తాగు నీరందించే విద్యుత్ మోటార్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం చోరీకీ పాల్పడ్డారు.ఇటీవల సర్పంచి కుక్కల దస్తగిరి, నాలుగు లక్షలు వెచ్చించి గజ్జలమ్మ గుడి దగ్గర నుండి అరకిలోమీటర్ మేర తాగునీటి పథకం ఏర్పాటు చేశారు. నెలరోజులు గడవక ముందే చోరికి పాల్పడటంతో కొట్టాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మార్చి చివరి దాకా నీరివ్వాల్సిందే

- అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు - సాగునీటి కోసం రహదారి దిగ్బంధం

ప్రజాశక్తి - దేవనకొండ

మార్చి చివరి దాకా హంద్రీనీవా నీరు ఇవ్వాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువ నుంచి డిసెంబర్ 31 వరకు మాత్రమే నీరిస్తామన్న జిఒను నిరసిస్తూ అఖిలపక్ష నాయకులు, రైతుల ఆధ్వర్యంలో సోమవారం దేవనకొండ టర్నింగ్ వద్ద రహదారి దిగ్బంధనం చేపట్టారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసారావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు లక్ష్మన్న, జనసేన నాయకులు మక్బుల్ బాష, లోక్‌సత్తా నాయకులు రాందాస్ గౌడ్, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు మాట్లాడారు. హంద్రీనీవా సాగునీటిని రైతులకు అందించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. నాయకులు ఒక రకంగా హామీఇచ్చి, అధికారులు మరో రకంగా నీరివ్వలేమనే పద్ధతుల్లో జిఒలు జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. మార్చి చివరిదాకా రబీ సీజన్ పూర్తయ్యే వరకు నీరివ్వాలని డిమాండ్ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం సందర్భంగా రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం 'మార్చి చివరి వరకు నీరిస్తామ'ని హామీ ఇచ్చి పంటలు వేసుకోవాలని రైతులకు భరోసా కల్పించారని తెలిపారు. తీరా ఇప్పుడు నీరివ్వలేమని చెప్పడం బాధ్యత రాహిత్యమని విమర్శించారు. రూ.వేలకు వేలు పెట్టుబడి పెట్టారని, ఇప్పటికే పందికోన రిజర్వాయర్ ఎడమ, కుడి కాలువ కింద ప్రభుత్వ లెక్కల ప్రకారమే 20 నుంచి 25 వేల ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. హంద్రీనీవా నీరు నిలిచిపోతే రైతులు భారీగా నష్టపోతారని చెప్పారు. ఈ నష్టానికి అధికార పార్టీ నాయకులు బాధ్యత వహించాలని తెలిపారు. రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం స్పందించాలని, మార్చి చివరిదాకా నీరిస్తామని రైతులకు హామీఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అఖిలపక్ష నాయకులు బి.ఉచ్చీరప్ప, పి.బండ్లయ్య, నెట్టేకల్లు, కండప్ప, బడిగింజల రంగన్న, రామారావు, బడే సాహెబ్, ములకన్న, అశోక్, యూసుఫ్, ఆకుల వీరేష్, ఈరన్న, లోక్‌సత్తా శేఖర్, వెలమకూరు భాస్కర్, రాజా సాహెబ్, భాస్కర్, రాజశేఖర్, కృష్ణ, రవి, హరిచంద్ర, బాలాజీ, బజారి, వడ్డే పెద్దయ్య పాల్గొన్నారు.

రోడ్ల దిగ్బంధనలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు, రైతులు

అక్రమ వసూళ్లకు పాల్పడిన ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

- ఆర్ఐకి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-ఆలూరు

స్పందనలో ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థుల దగ్గర నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడిన ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌ను విచారించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గిరిమూర్తి కోరారు. సోమవారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో స్పందనలో ఆర్ఐ బసవన్న గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎపిఎస్ సిహెచ్ఇ) పథకం కింద ప్రొఫెషనల్, సాంప్రదాయ డిగ్రీ కోర్సుల విద్యార్థులకు 10 నెలల తప్పనిసరి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేందుకు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తెలిపారు. విద్యార్థులు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకపోయినా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థుల దగ్గర వసూలు చేయడమే కాకుండా విద్యార్థుల నుంచి అనుకూలంగా రాయించుకొని, విద్యార్థులను రెచ్చగొట్టి విద్యార్థి సంఘాలపై ఉసిగొలుపుతున్నారని చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రిన్సిపల్‌ను విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, పంపవతి, విరుపాక్షి, ధనుంజయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌ను పునఃప్రారంభించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - హోళగుంద

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌ను పునః ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. సోమవారం ఎస్ఎఫ్ఐ 3వ మండల మహాసభ సందర్భంగా హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి వాల్మీకి సర్కిల్ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు, మల్లికార్జున, గురుప్రసాద్, పరమేష్ మాట్లాడారు. మహాసభలో మండలంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే విధంగా పోరాటాలకు సిద్ధం అవుతామన్నారు. హోళగుందలోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌ను పునఃప్రారంభించి, రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విడుదల చేయాలని కోరారు. లేకపోతే విద్యార్థులను సమీకరించి ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో సమావేశం నిర్వహించి, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులు గణేష్, సహాయ కార్యదర్శి నిత్య, కమిటీ సభ్యులు మహంతేష్ భాను, శిల్పా, సాయి ఈశ్వరి పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

- జాతరకు హాజరైన రాజకీయ ప్రముఖులు

ప్రజాశక్తి- ఆలూరు

మండలంలోని మొలగవల్లి గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశవ స్వామి రథోత్సవం సోమవారం వైభవంగా సాగింది. ఉదయం స్వామి వారికి గంగిపూజ పంచామృతాభిషేకం, కుంకుమార్చన, హోమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. చెన్నకేశవ స్వామి వారికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున చౌదరి, దేవరగట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మనూర్ శ్రీనివాసులు, ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్‌లు వేర్వేరుగా పూజలు చేశారు. సాయంత్రం వేలాది మంది భక్తుల నడుమ చెన్నకేశవ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఎస్ఐ రామానుజులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపిపి కురువ శ్రీరాములు, సర్పంచి మోహన్ రాజ్, ఉప సర్పంచి ఎంపీ.రంగన్న, పంచాయతీ కార్యదర్శి వెంకట నాయుడు, ఆలయ కమిటీ ఛైర్మన్ కృష్ణప్ప, ఎంపిటిసి బంగారు సునంద పటేల్ యాదవ్, టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్, రామనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

కోట్ల సుజాతమ్మకు స్వాగతం పలుకుతున్న నాయకులు

'ఇదేమి కర్మ'ను జయప్రదం చేయాలి

- టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా డిసెంబర్ 2 నుంచి టిడిపి ఆధ్వర్యంలో జరిగే 'ఇదేమి కర్మ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కోరారు. సోమవారం టిడిపి కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఇదేమి కర్మ' కార్యక్రమం నిర్వహించేందుకు అధిష్టానం ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి నాయకులు తరలిరావాలని కోరారు. రాష్ట్రంలో జగన్ పరిపాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. బూత్ కన్వీనర్, క్లస్టర్‌కు దిశా నిర్దేశం చేశారు. ఉమాపతి నాయుడు, బుద్ధారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు

మొబైల్ వ్యాన్ల ద్వారా రేషన్ బియ్యం సరఫరా చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - కోసిగి రూరల్

కోసిగిలో సాయిబాబా గుడి దగ్గర నివాసముండే ప్రజలకు మొబైల్ వ్యాన్ల ద్వారా రేషన్ బియ్యం సరఫరా చేయాలని సిపిఎం మండల కన్వీనర్ రాముడు, మండల కమిటీ సభ్యులు వీరేష్ కోరారు. సోమవారం స్పందనలో తహశీల్దార్ రుద్ర గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సాయిబాబా గుడి దగ్గర 6, 7, 9వ వార్డుకు సంబంధించిన ప్రజలు నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ప్రతినెలా రేషన్ బియ్యం కోసం కిలోమీటర్లు నడిచి రైల్వే గేట్ దాటుకుని కోసిగికి వచ్చి వివిధ రేషన్ షాపుల్లో బియ్యం తీసుకుంటున్నారని చెప్పారు. రేషన్ బియ్యం కోసం వచ్చే వృద్ధులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యను సంబంధిత అధికారులకు గతంలోనే తెలియజేసినా పరిష్కారం కాలేదన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సాయిబాబా గుడి దగ్గర ఉండే ప్రజలకు మొబైల్ వ్యాన్ల ద్వారా రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరారు.

వ్యాధి సోకిన పశువులకు టీకాలు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ఆదోని

ప్రజాశక్తి కథనానికి పశుసంవర్థక శాఖ వైద్యులు స్పందించారు. ఆదోని పట్టణంలోని లంపీ స్కిన్ డీసీజ్ సోకి పశువులు పడుతున్న ఇబ్బందులపై సోమవారం ప్రజాశక్తిలో ప్రచురితమయింది. దీనికి స్పందించిన పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, పశు వైద్యులు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పశువులకు సోమవారం నివారణ టీకాలు వేశారు. పట్టణంలోని హనుమాన్ నగర్, కిలిచిన్‌పేట, కౌడల్ పేట ప్రాంతాల్లో పర్యటిస్తూ మైదానంలో అక్కడక్కడ పడుకొని ఉన్న వీధి పశువులను పరిశీలించారు. చర్మంపై దద్దుర్లు, రక్తపు గాయాలు ఉన్న పశువులను గుర్తించి టీకాలు వేయడంతో స్థానికులు వారిని అభినందించారు. పట్టణంలో అలాంటి లక్షణాలు ఉన్న పశువులను ఆస్పత్రికి తీసుకొస్తే టీకాలు వేస్తామని, వ్యాక్సిన్ అందుబాటులో ఉందని వివరించారు. పశు వైద్యులకు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, సేవా భారతి సభ్యులు రమేష్ సహకరించారు.

టీకాలు వేస్తున్న పశు వైద్యులు క్రాంతి కుమార్

మంత్రికి అడుగడుగునా నిరసన సెగ

- తంగరడోణలో 'గడపగడపకు'

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని తంగరడోణ గ్రామంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు అడుగడుగునా నిరసనలు ఎదురయ్యాయి. సోమవారం సర్పంచి శంకరమ్మ ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా తంగరడోణ గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామంలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్లు, రేషన్ కార్డు, ఇళ్ల పట్టాలు అర్హులైన వారికి కాకుండా సర్పంచి తనయుడు తమకు అనుకూలంగా ఉన్నవారికే ఇచ్చారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సచివాలయానికి వచ్చిన రూ.20 లక్షలతో గ్రామంలో డ్రెయినేజీ, సిసి రోడ్డుకు రూ.15 లక్షలు, తొగలగల్లు గ్రామానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆదోని అడ్డ రోడ్డు నుంచి తంగరడోణ గ్రామానికి తారు రోడ్డు వేసేందుకు రూ.46 లక్షలతో టెండర్ కూడా అయిపోయిందన్నారు. వైసిపి ఆలూరు తాలూకా ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన, ఎంపిడిఒ మల్లేశ్వరి, ఎపిఒ కృష్ణ మోహన్, ఇఒఆర్‌డి నరసింహారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు వెంకన్న, రామాంజనేయులు, సిఐఒ అశోక్, రాజన్న, వెంకటేష్, దస్తగిరి, ముని, తిమ్మప్ప పాల్గొన్నారు.

మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను నిలదీస్తున్న మహిళలు

వెంకటేష్ కుటుంబానికి మంత్రి పరామర్శ

మండలంలోని బినిగేరి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వెంకటేష్ తండ్రి మహానంది మృతదేహానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సోమవారం పత్తికొండ సంత కావడంతో మహానంది రెండు మేక పిల్లలను కొనుగోలు చేసి తిరిగి బినిగేరి రావాలని ఆటోలో కూర్చున్నారని తెలిపారు. ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడే సొమ్మసిల్లి పడిపోయారన్నారు. వెంకటేష్ కుటుంబానికి అండగా ఉంటూ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన, వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సిఇఒ అశోక్, నాయకులు తిమ్మప్ప, భీమన్న, ప్రకాష్ పాల్గొన్నారు.

ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్‌గా నాగరాజ్ గౌడ్

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డు కమిటీ ఎన్నికకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. సోమవారం దేవాలయ సహాయ కమిషనర్ వాణి మాట్లాడుతూ... పాలకమండలి కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి పాలకమండలి సభ్యులను, అధ్యక్షులుగా ఎన్నుకోవడానికి దేవదాయ శాఖ నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. డిసెంబర్ 11న సమావేశం ఏర్పాటు చేసి ఎన్నిక చేపడతామన్నారు. పాలక మండలి సభ్యులుగా నాగరాజు గౌడ్, ఎంకోబా, నరసమ్మ, మారతమ్మ, అపర్ణ, గీతా రెడ్డి, రమణి, లక్ష్మీ రెడ్డి, విజయేంద్ర రెడ్డి, నరసింహులు, రేణుక సభ్యులతోపాటు ఎక్స్ అఫీషియో మెంబర్‌గా దేవాలయ ప్రధాన అర్చకులు వీరప్ప స్వామిలో ఒకరిని అధ్యక్షులుగా ఎన్నుకుంటారని తెలిపారు. అదేరోజు అధ్యక్షునితో ప్రమాణ స్వీకారం చేయిస్తామన్నారు.

పాలకమండలి అధ్యక్షులుగా నాగరాజుగౌడ్

పాలకమండలి అధ్యక్షులుగా ప్రస్తుతం వైసిపి మండల కన్వీనర్‌గా ఉన్న నాగరాజ్ గౌడ్‌ను ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాల పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ... పాలకమండలి ఛైర్మన్‌గా అవకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, వై.సీతారామిరెడ్డికి, వై.ధరణి రెడ్డికి, వై.ప్రదీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సహకారంతో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు. అలాగే మండల నాయకులకు, కార్యకర్తలకు కూడా రుణపడి ఉంటానని తెలిపారు.

బాల్యవివాహాల నియంత్రణకు కమిటీలు : తహశీల్దార్

ప్రజాశక్తి - గోనెగండ్ల

బాల్యవివాహాల నియంత్రణకు గ్రామాల వారీగా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తహశీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. బాల్య వివాహాల నియంత్రణపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కాబోతున్నందున బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి గ్రామంలోనూ సచివాలయాల వారీగా బాల్య వివాహ నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఏ సచివాలయ పరిధిలో కూడా బాల్యవివాహాలు జరగకుండా నిర్మూలనకు ఈ కమిటీలు పని చేస్తాయని చెప్పారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

సంక్షేమ పథకాలతో పేదలందరికీ లబ్ధి

- వైసిపి సీనియర్ నాయకులు జగన్‌మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలందరికీ లబ్ధి చేకూరుతుందని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని 9వ వార్డు సచివాలయంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల అభివృద్ధి, సంక్షేమం వైసిపి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పట్టణంలోని 9వ వార్డు పరిధిలో గడపగడపకు తిరిగి ఆయా ఇళ్లలో లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్ లెట్లు అందించారు. వార్డులో సమస్యలుంటే వాటిని తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వార్డు పరిధిలోని వీధుల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపడుతూ తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 9వ వార్డు కౌన్సిలర్ రాజారత్నం, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్.రఘు, వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, డిఇఇ మనోహర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ యుకె.రాజశేఖర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ గ్రౌండ్‌లో శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా వైఎస్ఆర్ అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన, రిబ్బన్ కట్ చేసి మ్యాచ్‌ను జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడాకారులు ప్రతిభ కనబరిచి విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా నెల రోజుల ముందే క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. క్రికెట్ పోటీలతో పాటు ఎద్దుల పోటీలు, కబడ్డీ, ఫుట్ బాల్, వాలీ బాల్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ సిఐ మధుసూదన్, రూరల్ సిఐ మంజునాథ్, ఎంపిపి కేశన్న, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్.రఘు, వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, ప్రధాన కార్యదర్శి యుకె.వీరేంద్ర, కోశాధికారి తారా రాజశేఖర్, అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ యుకె.రాజశేఖర్, కోఆపరేషన్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

భక్తుల వసతిపై ప్రత్యేక దృష్టి

- శ్రీమఠం మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు వసతి సౌకర్యాల కల్పనపై పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ప్రత్యేక దృష్టి సారించారని శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఇటీవల రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని తెలిపారు. శ్రీమఠం నిర్వహణలో సుమారు 1200 అద్దె గదులు ఆన్‌లైన్ ద్వారా, కొన్ని ప్రత్యక్షంగా నిండి పోవడంతో ప్రయివేట్ అద్దె గదులను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పీఠాధిపతుల దృష్టికి తీసుకెళ్లగా త్వరలో భక్తుల సౌకర్యార్థం రెండు డార్మెటరి హాళ్లను, వందకు పైగా లాకర్ బాక్సులతో లాకర్ సదుపాయంపై ఇంజినీరింగ్ సెక్షన్ వారి ద్వారా ప్రణాళిక రూపొందిస్తున్నారని చెప్పారు. మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌ల సౌకర్యాలతో అధునాతనంగా డార్మెటరి హాల్ భవనాలను, లాకర్ సదుపాయం కోసం భవనాన్ని నిర్మించాలని ఆలోచనలో ఉన్నారని తెలిపారు. అందుకు తగిన స్థలం ఎంపిక చేస్తున్నారని చెప్పారు. ఈ రెండూ అమలైతే భక్తులకు కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు.

'నకిలీ'పై చర్యలు తీసుకోవాలి

- పోలీసు స్టేషన్‌లో ఎంపిటిసి భర్త ఫిర్యాదు

ప్రజాశక్తి - కౌతాళం

ఫిర్యాదు చేస్తున్న ఎంపిటిసి భర్త

మండలంలోని బాపురం గ్రామం వంక పరంబోకు భూమిపై నకిలీ పట్టా పాస్ పుస్తకం సృష్టించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాపురం ఎంపిటిసి భర్త జైపాల్ కోరారు. సోమవారం ఆయన కౌతాళం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 99 బి1 సర్వే నెంబర్ ప్రభుత్వ వంక పరంబోకు భూమి ఉందని తెలిపారు. ఈ భూమిపై గ్రామానికి చెందిన ఉల్లిగప్ప నకిలీ పాసు పుస్తకం సృష్టించి, ఆ భూమి పక్క ఉన్న రైతులకు ఇబ్బందులకు గురిచేసి గొడవలు సృష్టిస్తున్నారని చెప్పారు. ఈ వ్యక్తికి నకిలీ పాస్ పుస్తకం పొందడానికి సహకరించిన దళారులు, రెవెన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పి.శ్రీనివాసులును ఎన్నుకున్నట్లు ఆదోని డివిజన్ ప్రధానోపాధ్యాయుల సంఘం గౌరవాధ్యక్షులు కె.వెంకటస్వామి, డివిజన్ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి తెలిపారు. సోమవారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదివారం కర్నూలులో జిల్లా సమావేశపు భవనంలో రాష్ట్రస్థాయి ప్రధానోపాధ్యాయుల విద్యా సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రధానోపాధ్యాయుల సమస్యలపై చర్చించినట్లు చెప్పారు. అనంతరం పెద్దహరివాణం జడ్‌పి హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాసులును జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. డివిజన్ అధ్యక్షులు మధుసూదన్, రాజు, సంఘం సభ్యులు చిరంజీవి రెడ్డి, నాగేషప్ప, తిరుమలరావు, అస్లాం సిద్ధిక్, రంగన్న, రంగప్ప పాల్గొన్నారు.

శ్రీనివాసులును సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుల బృందం

ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనులు చేపట్టాలి

- తహశీల్దార్ కార్యాలయం ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి-ఆలూరు

ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు నిధులు కేటాయించి భవన నిర్మాణ పనులను చేపట్టాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలూరులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలను 2008లో ఏర్పాటు చేసినప్పటి నుంచి కళాశాలకు సొంత స్థలం, భవనాలు లేవని తెలిపారు. బాయ్స్-1 హైస్కూల్‌లో కొన్ని గదులను ఐటిఐ కళాశాలకు ఇవ్వడంతో నేటి వరకు ఐటిఐ కళాశాల కొనసాగుతోందని చెప్పారు. పురాతన భవనాలు కావడంతో 2019లో ఐటిఐ కళాశాలకు అగ్రహారం గ్రామం దగ్గర స్థలం కేటాయించినట్లు తెలిపారు. స్థలం ఇచ్చినా భవన నిర్మాణాల కోసం నిధులు లేకపోవడంతో పాత భవనంలోనే విద్యా బోధనలు కొనసాగుతున్నాయని చెప్పారు. కళాశాలలో సరైన వసతుల్లేక విద్యార్థుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. కనీసం విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు లేకపోవడంతో ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు నిధులు కేటాయించి భవన నిర్మాణ పనులు, ప్రస్తుతం ఉన్న కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విరుపాక్షి, ధనుంజయ్, హరీష్, పంప, చందు, జయశ్రీ, మేరీ, ఇందు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు

వైసిపి గూండా రాజకీయాలకు పోలీసుల వత్తాసు సిగ్గుచేటు : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రాజకీయంగా ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను వైసిపి నాయకులు తట్టుకోలేక పోలీసు అండదండలతో గూండా రాజకీయాలు చేస్తున్నారని టిడిపి నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, దేవేంద్రప్ప, రామస్వామి, ఫక్రుద్దీన్, టిడిపి యువ నాయకులు శరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పూలే వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాప్తాడులో వైసిపి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, సోదరుడు చేస్తున్న గూండాగిరిపై టిడిపి కార్యకర్త ప్రశ్నిస్తే పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి కేసులు నమోదు చేసి గూండా రాజకీయాలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని, స్టేషన్ వద్దకు వెళ్లి న్యాయ పోరాటం చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకులు పరిటాల శ్రీరామ్‌ను పోలీసులు బెదిరించడం, హెచ్చరించడం సిగ్గుచేటన్నారు.

నిందితులు అరెస్టు-రిమాండ్‌కు తరలింపు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి, నేమకల్లు మజరా గ్రామమైన సంగాలలో దొంగతనం కేసులో నిందితులైన శ్రీశైలం, సోమశేఖర్‌ను అరెస్టు చేసి వారి నుంచి దొంగలించిన నగదు, బంగారును రికవరీ చేసినట్లు చిప్పగిరి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. సోమవారం ఆయన నిందితులను ప్రవేశపెట్టి విలేకరులతో మాట్లాడారు. నేమకల్లు మజరా గ్రామం సంగాలకు చెందిన భాస్కర్ ఇంట్లో రూ.63 వేల నగదు, 7 గ్రాముల బంగారం ఉంగరాలను దొంగలించినట్లు చిప్పగిరి పోలీసు స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చిప్పగిరి గ్రామానికి చెందిన ఎర్రి స్వామి ఇంట్లో రూ.52 వేల నగదు, ఆరు గ్రాముల రెండు జతల కమ్మలు దొంగలించినట్లు కేసు నమోదయిందని చెప్పారు. సోమవారం నేమకల్లు బస్టాండు క్రాస్ వద్ద శ్రీశైలం, సోమశేఖర్‌లు అనుమానాస్పదంగా తిరుగుతుండగా చిప్పగిరి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని విచారించగా ఈ రెండు కేసులకు సంబంధించి దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నట్లు చెప్పారు. దొంగతనానికి పాల్పడిన నిందితులిద్దరూ క్రికెట్ బెట్టింగ్, జూదాలకు అలవాటు పడి, జల్సాల కోసం, ఈ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. వారిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి నగదును, బంగారును రికవరీ చేసినట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. ఎఎస్ఐ నజీర్ అహ్మద్, కానిస్టేబుల్ చంద్ర పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఫూలే

- ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టా రమేష్

ప్రజాశక్తి - ఆదోని

అడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు ఫూలే అని ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టా రమేష్, నాయకులు దస్తగిరి నాయుడు, దేవిశెట్టి ప్రకాష్, విశ్రాంత తహశీల్దార్ షేక్షావలీ, అధ్యాపకులు నల్లారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని భీమాస్ ఫంక్షన్ హాలులో పూలే వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శ్రీరాములు, సూర్య నారాయణ, శరణ బసప్ప పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు (రూరల్) పట్టణంలోని సంజీవనగర్‌లో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న స్వగృహంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎపి డిఎస్ఎస్ అధ్యక్షులు కె.మల్లేష్, కళాకారుడు మోతే రామరాజు, జి.నరసింహులు, వడ్డే రాజు పాల్గొన్నారు.

కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ చిత్రమాలిక

బహిరంగసభలో మాట్లాడుతున్న డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణన్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్/కలెక్టరేట్

కర్నూలు నగరంలో డప్పుల దరువులతో మోత మోగింది. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ముందుగా కర్నూలు నగరంలోని కిసాన్ ఘాట్ నుంచి వేలాది మందితో మహా ప్రదర్శన చేపట్టారు. కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విచ్చేసిన కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. ఈ మహా ప్రదర్శనలో డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు కె.రాధాకృష్ణన్, జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవ సహాయం, ఆనంద్ బాబు, జిల్లా మాజీ అధ్యక్షులు కె.సురేష్ కుమార్‌తో పాటు ఆయా జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రదర్శనలో డప్పు కళాకారులు డప్పులు వాయిస్తూ ముందుకు సాగారు. కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు చేతులు పైకి జోడించి ఈ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని, కుల విక్షతను రూపుమాపేందుకు పూనుకుంటున్నట్లు ప్రతిజ్ఞ బూని ముందుకు సాగారు. 'ఇక చెల్లదు... ఇక చెల్లదు... కుల వివక్షత.. పోరాడతాం కుల వివక్షత అంతమయ్యే వరకు.. భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాలి.. సహించేది లేదు దళితులపై దాడులు దౌర్జన్యాలను' అంటూ నినదించారు. రాజ్‌విహార్ కూడలిలో ఐద్వా ఆధ్వర్యంలో కెవిపిఎస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతినిధులకు పూలు చల్లి స్వాగతం పలికారు.

కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద బహిరంగసభకు హాజరయిన ప్రజలు , కెవిపిఎస్ కార్యకర్తలు

కర్నూలులో ప్రదర్శన చేస్తున్న కెవిపిఎస్ కార్యకర్తలు

బహిరంగసభకు హాజరయిన కెవిపిఎస్ కార్యకర్తలకు , ప్రజలకు పిడికిలి బిగించి సంఘీభావం తెలుపుతున్న రాధాకృష్ణన్

కెవిపిఎస్ రాష్ట్ర మహాసభల సందర్భంగా ప్రదర్శనకు స్వాగతం పలుకుతున్న ఆవాజ్ కమిటీ

టి.షడ్రక్ , ఆర్‌పి.రాజు, జి.వీరన్న చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న వి.శ్రీనివాసరావు

కెవిపిఎస్ ప్రదర్శనకు పూలతో స్వాగతం పలుకుతున్న ఐద్వా కార్యకర్తలు

'జై బాలయ్య' సింగర్ కరిముల్లాకు సన్మానం

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

నందమూరి బాలకృష్ణ నటించిన 'వీరసింహారెడ్డి' సినిమా లో "జై బాలయ్య.. జై జై బాలయ్య" పాట పాడిన గాయకుడు కరిముల్లాను కర్నూలు లో ఘనంగా సత్కరించారు. పాట విడుదలై సూపర్ డూపర్ హిట్ టాక్ నడుస్తున్న నేపథ్యంలో మాత గడ్డకు వచ్చిన కరీముల్లాకు తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా సాంస్కృతి విభాగం అధ్యక్షులు హనుమంతరావు చౌదరి ఆధ్వర్యంలో కళాకారులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. వీర సింహారెడ్డి సినిమాలో జై బాలయ్య జై జై బాలయ్య, పాటను తమన్ సంగీత దర్శకత్వంలో పాట పాడిన కరిముల్లా నందికొట్కూరు దగ్గర మండెం గ్రామానికి చెందిన వ్యక్తి కావడం గర్వ కారణం అని హనుమంతరావు చౌదరి అన్నారు. మూడు రోజుల కిందట పాట రిలీజ్ అయిన ఆ పాటను ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారందరు ఆదరిస్తుండడం కర్నూలు కళారంగానికి మంచి పరిణామం అని చెప్పారు. మొట్టమొదటిసారిగా రాయలసీమ కళాకారుడు నందమూరి బాలకృష్ణ సినిమాకు పాట పాడినందుకు అభినందనలు తెలిపారు. నాడు రాయల వారు రతనాల సీమ గా తీర్చిదిద్ది తే...నాటి రాయలసీమ కీర్తిని ఇప్పుడు ఎలుగెత్తి చాటిన ఘనత నందమూరి వారసులదే నని తెలుగుదేశం పార్టీ కల్చరల్ విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షుడు హనుమంతరావు చౌదరి వివరించారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా బాలకృష్ణ ఫాన్స్ జగన్, కర్నూల్ బాలకృష్ణ ఫాన్స్ లతీఫ్, కల్లూరు బాలకష్ణ ఫాన్స్ రామకష్ణ, అమడగుంట్ల మాదన్న ఎన్టీఆర్ బిల్డింగులకాలని రాజు, లతీఫ్ భాష, లక్ష్మి పద్మ, రేణుక, నాగలక్ష్మి, లాయర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమానికి 102 ఫిర్యాదులు : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయని ఎస్‌పి తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందనకు వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో మాట్లాడారు. వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

సిఎం కృతజ్ఞతలు తెలెపుతున్న 98 డిఎస్‌సి క్వాలిఫైడ్ డిఎస్‌సి అభ్యర్థులు

98 డిఎస్‌సి క్వాలిఫై టీచర్లకు పోస్టింగులు ఇవ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

98 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లకు వెంటనే పోస్టింగులు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జన రామకష్ణారెడ్డికి 98 డిఎస్‌సి క్వాలిఫైడ్ టీచర్ల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో టీచర్లు సజ్జల రామకృష్ణారెడ్డికి స్థానిక కెఎస్ఆర్ గార్డెన్స్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుమారు 80 మంది క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు సజల రామకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గత ఏ ప్రభుత్వం చేయని పని జగన్మోహన్ రెడ్డి చేయడం చాలా ఆనందంగా ఉందని, పోస్టింగ్ ఆర్డర్లు కూడా త్వరగా ఇస్తే బాగుంటుందని క్వాలిఫైడ్ టీచర్లు అన్నారు. చాలా మంది రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నారని త్వరగా పోస్టులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. దీనికి సజ్జల రామకృష్ణ రెడ్డి స్పందిస్తూ, ముందుగా 4000 మంది వరకు క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారని ఊహించామని కానీ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ అనంతరం 6000 పైగా 98–డిఎస్‌సి క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అందరికీ త్వరలో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పురుషోత్తం, ఖాసిం, అయ్యన్న, రవికుమార్, కోడుమూరు హైమావతి, కృష్ణా రెడ్డి ఉన్నారు.

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద, లోకేష్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని టిడిపి కర్నూలు మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ అన్నారు. తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చంద్ర శేఖర్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. వైఎస్ రాజ శేఖర్ రెడ్డి తలుచు కుంటే మొద్దు శ్రీనుతో చంపించే వాడు అని, అంతపురంలో ఫ్యాక్షన్ రాజకీయాలు చెయ్యాలి అంటే మా మొదటి టార్గెట్ లోకేష్ అయ్యేవాడు అని వైసిపి నాయకులు నోరు పారేసుకున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే రోడ్ల మీద తిరగలేరన్నారు. మా నాయకుడు అనుకుంటే రాజశేఖర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై ఇంతవరకు చర్యలు తీసుకోలేదంటే, ప్రభుత్వం బాధితులను ఏవిధంగా కాపుడుతుందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు .ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలు చేసేవారిని ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. తగిన విధంగా బుద్ధి చెప్పాల్సివస్తుందన్నారు.

విశ్వవిద్యాలయ అభివద్ధికి కృషి చేస్తా

వైస్ ఛాన్సర్ ఆనందరావు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

విశ్వవిద్యాలయం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని వైస్ ఛాన్సలర్ ఎ.ఆనందరావు పేర్కొన్నారు. సోమవారం రాయలసీమ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్‌గా రెండేళ్లు పూర్తి చేసుకున్న ఆనందరావుకు టైం స్కేలు ఉద్యోగులు , నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ అందరి సహకారంతోనే రెండేళ్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ సలహాలు తీసుకొని ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ సంజీవరావు, రిజిస్ట్రార్ మధుసూదన్ వర్మ, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకరయ్య, మినిమం టైం స్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

30న జిల్లాసబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు స్థానిక బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్ నేషనల్ స్కూల్ లోని టెన్నిస్ కోర్ట్స్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ తెలిపారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 03 నుండి 04వరకు కర్నూలులో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్, రాష్ట్ర జట్ల ఎంపికల్లో పాల్గొంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 30వ తేదీ ఉదయం 10 గంటలకు జన్మదిన దవికరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీతో పాటు నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని పేర్కొన్నారు. 2007 సంవత్సరం తరువాత పుట్టిన వారు ఎంపికల్లో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు.పూర్తి వివరాలకు. 9642587333,8688886300 సంప్రదించాలని కోరారు.

గ్రామాల అభివద్ధి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-తుగ్గలి

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని వైసిపి సీనియర్ నాయకులు, పత్తికొండ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి నాగభూషణం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామయాన్ని అభివద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన, అభివృద్ధి, సంక్షేమ పథకాల పనితీరు తదితర వాటిని గడపగడపకు వెళ్లి ప్రజల నుండి అడిగి తెలుసుకుంటున్నామన్నారు. మండలంలో వివిధ పనులకు 17 కోట్ల మేర నిధులు మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యేకి దక్కిందన్నారు. గతంలో పరిపాలించిన ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టక పోవడం విచారకరమన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి–కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏపీ ఎన్జీవో సంఘం నేతలు వెంగల్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, కాశన్న, అరుణ లు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలుకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకష్ణారెడ్డిని వారు కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డిఎ అరియర్స్ ,జిపిఎఫ్ లోన్లు, ఇతరత్రా వంటిని విడుదల చేయాలన్నారు. వ్యవసాయ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిగా పనిచేస్తున్న ఎంపిఇఒ లను రెగ్యులర్ చేయాలని కోరారు. ఆయా ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు.

ఉల్లి, టమోట రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి- తుగ్గలి

ఉల్లి, టమోట రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సిపిఎం మండల కమిటీ కార్యదర్శి శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలి గ్రామంలో ఉల్లి పంట పండించిన రైతు పొలం లేకపోయి ఉల్లిగడ్డలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పండించిన ఉల్లి పంటకు టమోటాలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన తమ ఆవేదనను వెలబుచ్చారు. అందించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో చాలామంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల వైపు పరిగెత్తుతున్నారన్నారు. పంటలకు తెచ్చిన అప్పులు కుటుంబ పోషణకు తెచ్చిన అప్పులు తీరకపోవడంతో రైతుల మధ్యలోనే తనువు చాలిస్తున్నారని అయన తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే రైతుల పరిస్థితి అకమ్యకోచరంగా మారుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి పై చర్యలు తీసుకోండి. టిడిపి

ఎస్ఐకి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-తుగ్గలి

టిడిపి అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తమ్ముడు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలంటూ సోమవారం మండల కేంద్రమైన తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నాయకులు ఎస్ఐ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధి తమ్ముడు ఇలా అనుచిత వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. తాము తలుసుకుంటే అప్పుడే చంద్రబాబును హత్య చేయించేవారమని ప్రకటన చేయడం పద్ధతి కాదన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలవదన్న ఉద్దేశంతోనే ఇప్పటినుండి వైసిపి నాయకులు దౌర్జన్యాలకు దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంపురం వెంకట్ రాముడు చౌదరి, లక్ష్మీనారాయణ చౌదరి, మాజీ ఎంపిటిసి వెంకటేశు, నాయకులు నాగభూషణం పాల్గొన్నారు.

బాబు,లోకేష్ లపై అనుచిత వాఖ్యలు తగవు

ప్రజాశక్తి- సి బెళగల్ : చంద్రబాబు,లోకేష్ లపై రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్ రెడ్డీ అనుచిత వాఖ్యలు చేయడం తగదని టిడిపి మండల కార్యదర్శి మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం బెళగల్‌ఎస్ఐ పీరయ్య కు కార్యకర్తలతో వెళ్లి పిర్యాదు చేశారు. రాప్తాడు సభలో బాబును లోకేష్ ను బహిరంగంగా చంపేస్తామనడం సమయ స్పూర్తిని కోల్పోయారని సిగ్గుగా ఉందన్నారు.

భూ పంపిణీ జరిగే వరకు పోరాటం

- నవరత్నాలలో భూపంపిణీ చేర్చండి
- వ్యవసాయ కార్మికసంఘం జిల్లా మహాసభ సూచన

ప్రజాశక్తి- బేతంచెర్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ జరిగే వరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.రమేష్ ,జిల్లా కార్యదర్శి ఎ. రాజశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నవరత్నాల పథకాలలో భూపంపిణీ చేసి దశరత్నాలుగా మార్చితే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌ను ప్రజలు జీవితాంతం కీర్తిస్తారని సూచించారు. నంద్యాల బేతంచెర్ల మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు సందర్భంగా మురళీధర్ రెడ్డి ఫంక్షన్ హాలులో జిల్లా ప్రతినిధుల మహాసభ సోమవారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ఈ మహాసభకు ఆర్.ఈశ్వరయ్య ఎన్. హైమావతి అధ్యక్షత వహించారు. ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆ సంఘం సీనియర్ నాయకులు డి.బాలఉస్సేన్ ఆవిష్కరించారు. కరోనా సమయంలో మరణించిన జిల్లా నాయకులు టి. షడ్రక్ కోడుమూరు నాయకులు ఎం.సోమన్న చిత్రపటాలకు కోయిలకుంట్ల సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వి.వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధనవంతుల నల్లధనాన్ని తీసుకురాకపోగా భారతదేశంలోని ధనవంతుల ఆస్తులను మరింత పెంచి ప్రజలను మోసం చేసిందన్నారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగినా నిమ్మకు నిరుత్తినట్టు పాలకులు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. రైతులు ఆత్మహత్యలు, నిరుద్యోగం పెరిగాయి తప్ప దేశం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని అన్నారు. మహానీయుడు ఉద్యమ సూర్యుడు పుచ్చలపల్లి సుందరయ్య 1934వ సంవత్సరం నెల్లూరు జిల్లా అలగానిపాడులో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి భూమిలేని నిరుపేదలకు వేల ఎకరాలు ప్రభుత్వం పంచే విధంగా కృషి చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అప్పట్లో కోనేరు రంగారావు కమిటీ వేసి భూమిలేని నిరుపేదలకు ఒక ఎకరం భూమిని పంపిణీ చేస్తామని వాగ్దానం ఇచ్చారన్నారు. కానీ ఆయన మరణానంతరం, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం రాష్ట్రంలోని పేదల పట్ల నిర్లక్ష్యం వహించడమేనని అర్థమవుతుందని అన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వ్యవసాయ కార్మిక సంఘంగా ఒక సలహా ఇవ్వదలుచుకున్నామని, నవరత్నాలలో భూమిని చేర్చి దశరత్నాలుగా పేరు మార్చి భూ పంపిణీ చేస్తే రాష్ట్ర ప్రజల హర్షం వ్యక్తం చేస్తారన్నారు. కేరళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ భూమిలేని ప్రతి పేద రైతుకు ఒక ఎకరా భూ పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఆ విధంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు కనీసం ఒక అర ఎకరమైన భూ పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎర్రజెండాను చేతపట్టి చేసిన కళా నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహాసభలో జిల్లాలోని 28 మండలాల ప్రతినిధులు నాయకులు భూమికోసం ఇల్లు ఉపాధి సమస్యల పరిష్కారానికి చేసిన తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ తీర్మానాన్ని స్ఫూర్తిగా భవిష్యత్తులో పోరాటాలు చేయడానికి పూనుకుంటామన్నారు.

నంద్యాల జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, యుటిఎఫ్ జిల్లా నాయకులు వై.మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్, పక్కింసాహెబ్, స్వాములు, బాలయ్య, వైబి.వెంకటేశ్వర్లు, వై.ఎల్లయ్య, బి.లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ, మహబూబ్‌బీ, వెంకటలక్ష్మి, మహాలక్ష్మి, ఫరీదా, వెంకటరమణ, నరసింహులు, రాజబాబు, ఎస్‌కె.బాష, రాజు, మద్దిలేటి, స్వామి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, టి రమేష్ కుమార్, తదితరులు

మహాసభ ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరిసున్న బాల ఉస్సేన్

చిన్నారుల నృత్య ప్రదర్శన

తైక్వాండో ఛాంపియన్‌గా కర్నూలు జిల్లా జట్టు

ప్రజాశక్తి - నంద్యాల

ఆంధ్రప్రదేశ్ త్వైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ నిర్వహణలో జరిగిన రెండవ రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా కర్నూలు జిల్లా నిలిచింది. కర్నూలు జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో శాసనమండలి సభ్యురాలు స్నేహలత రెడ్డి, నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణ రెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత విభాగాలలో పతకాలు అందజేసి అభినందించారు. పూమ్సే విభాగంలో విన్నర్స్‌గా, కురి యోగి విభాగంలో రన్నర్స్‌గా నిలిచి ఓవరాల్ ఛాంపియన్‌గా అవిభాగ కర్నూలు జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీ కైవసం చేసుకుంది. కురియోగి విభాగంలో ప్రకాశం జిల్లా విజేతగా నిలిచి ట్రోఫీ అందుకున్నారు. రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి మొత్తం ఎనిమిది వందల మంది వివిధ విభాగాలలో, వెయిట్ కేటగిరీలలో తైక్వాండో పోటీలలో హోరాహోరీగా తలపడి విజేతలుగా నిలిచిన 90 మంది క్రీడాకారులు పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, నంద్యాల కార్యదర్శి సర్దార్, షానవాజ్, నిర్వాహకులు ఫర్వతుల్లా, మహబూబ్ బాషా, భువన వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతోపాటు క్రీడా సంఘం ప్రతినిధులు రెఫరీలు పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విజేతలు జాతీయ పోటీల్లో పాల్గొంటారని

ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీ అందుకుంటున్న కర్నూలు జిల్లా జట్టు

చాగంటికి గురజాడ పురస్కారం సరికాదు

- సాహితీ స్రవంతి నంద్యాల జిల్లా కమిటీ

ప్రజాశక్తి - నంద్యాల

సనాతన పద్ధతులు వ్యతిరేకిస్తూ స్త్రీల అభ్యున్నతికి కృషి చేసిన గురుజాడ పురస్కారాన్ని సనాతన పద్ధతులను పాటించాలని ప్రచారం చేసే ప్రవచన కారులు చాగంటి కోటేశ్వరరావుకు ఇవ్వడం సరైనది కాదని సాహితీ స్రవంతి నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, మాదాల శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వితంతు వివాహాలను, స్త్రీల అభ్యున్నతిని ప్రోత్సహించిన గురజాడ గారి ఆశయాలకు భిన్నంగా మనువాదాన్ని ప్రచారం చేసే ప్రవచన కారులకు గురజాడ పురస్కారం ఇవ్వడమంటే గురజాడ ఆశయాలను బలి తీసుకోవడమే అవుతుందని అన్నారు. గురజాడ పురస్కారం ప్రవచన కారులకు ఇవ్వడమంటే గురజాడ భావజాలన్నీ తెరమరుగు చేయాలనే కుట్రలో భాగమే తప్ప మరొకటి కాదని అన్నారు. ఇప్పటికైనా ఈ ఆలోచన మానుకోవాలని, గురజాడ భావజాలనికి అనుగుణంగా సమాజాభివృద్ధికి సేవలు అందించే వారికే పురస్కారం ఇవ్వాలని అప్పుడే గురజాడకు గౌరవం ఇచ్చినట్లు అవుతుందని అన్నారు.

పోలీసు స్పందనకు 93 ఫిర్యాదులు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 93 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారులను సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడారు. చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశం చారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌ఆర్.రమణ ఎస్సీ ,ఎస్టీ సెల్ డిఎస్పి రామంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

జిల్లాలో 81,294 మంది రైతులకు వడ్డీ రాయితీ

- రూ.16.42 కోట్ల జమ
- పంట నష్ట పరిహారం కింద రూ.4.29 కోట్ల లబ్ది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో పంట పెట్టుబడుల కోసం లక్ష రూపాయల లోపు రుణం తీసుకుని సంవత్సరం కాలం లోపు తిరిగి చెల్లించిన వారికి ప్రభుత్వం వడ్డీ రాయితీ ఇస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో రబీ 2020-21తో పాటు ఖరీఫ్-2021 సీజన్‌లో లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి అర్హత పొందిన రైతులకు సున్నా వడ్డీ రాయితీ, ఖరీఫ్-2022 పంట నష్ట పరిహారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెట్టుబడి రాయితీ కింద రబీ 2020-21తో పాటు ఖరీఫ్-2021 సీజన్‌లో లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి అర్హత పొందిన జిల్లాలోని 81,294 మందికి 16.24 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి రైతుల ఖాతాలకు జమ చేసారన్నారు. అలాగే 2022 ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ మాసాలలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించిన 5,272 మంది రైతులకు 4.29 కోట్ల రూపాయలను సంబంధిత రైతుల ఖాతాలకు జమ చేశారన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తూ వినూత్న పథకాలు ప్రవేశ పెట్టడంతో పాటు పెట్టుబడి కింద వడ్డీ రాయితీ ఇస్తుందన్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల ఏ సీజన్లో పంట నష్టపోయిన రైతులకు అదే సీజన్లో నష్టపరిహారం చెల్లించడం గతంలో ఏ ప్రభుత్వము చేపట్టలేదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్, వంగాల భరత్ కుమార్ రెడ్డి

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

మండలంలోని పడిగపాడు నర్సిపల్లి గ్రామాలలో సోమవారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పథకాలు అని నెరవేరుస్తున్నారని ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ నాయకుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోచా రాధాకృష్ణారెడ్డి, ప్రోచ్చా వెంకటరెడ్డి, ఆరికట్ల శివరామకృష్ణ రెడ్డి, పల్లె మహేశ్వర్ రెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, అధికారులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

స్పందన సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన వినతులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో నూతనంగా నియమితులైన జాయింట్ కలెక్టర్ టి. నిశాంతితో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా సత్వరంగా గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను నిర్ణీత కాలపరిమితిలోగా క్వాలిటీగా డిస్పోజ్ చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధించిన క్షేత్రస్థాయి ఫోటోలను కూడ స్పందన పోర్టల్లో అప్లోడ్ చేయడంలో అధికారులు నిరాశక్తత చూపుతున్నారని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రీఓపెన్ దరఖాస్తులు, వితిన్ ఎస్ఎల్ఎలో 1047 దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్న 2 దరఖాస్తులు, 24 గంటలు, నలబై ఎనిమిది గంటల్లో వున్న 9 దరఖాస్తులు, ఎపి సేవా సర్వీసులను త్వరితగతిన క్లియర్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు ప్రాపర్ ఎండార్స్మెంట్ ఇవ్వడంతో పాటు స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. అన్ని శాఖల్లో కోర్టుకు సంబంధించిన కంటెంప్ట్ కేసులకు కౌంటర్ ఫైల్ చేయడంతో పాటు మధ్యంతర, తుది ఉత్తర్వులను వెంటనే అమలు పరచాలని సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దార్లను, అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

జెసిగా బాధ్యతలు చేపట్టిన టి. నిశాంతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా టి. నిశాంతి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10 గంటలకు జెసి ఛాంబర్‌లో చేపట్టిన ఆమె అంతకు ముందు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్‌ను కలెక్టర్ ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన జిల్లా మొదటి జేసిగా నారపు రెడ్డి మౌర్య బాధ్యతలు చేపట్టాగా రెండవ జేసిగా టి. నిశాంతి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. జేసిగా బాధ్యతలు తీసుకున్న అనంత రం టి. నిశాంతి డిఆర్ఓ పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, ఏవో శ్రీనివాసులుతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లాలోని రెవిన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రియార్టీ ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని ఆమె తెలిపారు. నూతన జిల్లా అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతిని ఆర్డీవోలు, తాసిల్దార్‌లో రెవెన్యూ అసోసియేషన్ నాయకులు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి

జిల్లా కలెక్టర్‌తో జెసి టి.నిశాంతి

ఆలూరు నియోజకవర్గం వైసిపి పరిశీలకులుగా

మాజీ జడ్పీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - సంజామల

ఆలూరు నియోజకవర్గం వైసీపీ పరిశీలికులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, సంజామల జడ్పిటిసి మలికిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తనను ఆలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులిగా నియమించినందుకు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మిగనూరు పరిశీలకులుగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల : ఎమ్మిగనూరు నియోజకవర్గం వైసీపీ పరిశీలికులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్,అయినా కొలిమిగుండ్ల జడ్పిటిసి ఎర్రబోతుల పాపిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు తనను ఎమ్మిగనూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులిగా నియమించినందుకు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎర్రబోతుల పాపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

లింగ, జాతి వివక్షపై పోరాటం చేసిన

మహోన్నతుడు మహాత్మా జ్యోతి రావు పూలే

ప్రజాశక్తి - బనగానపల్లె

లింగ వివక్ష, జాతి వివక్ష రూపు మాపడానికి మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో మహాత్మా జ్యోతిరావు పూలే 132 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో రవ్వలకొండ మీద ఐదు ఎకరాల స్థలంలో 2 కోట్ల30 లక్షల రూపాయలతో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలు నూతనంగా భూమి పూజ కూడా చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే మార్గంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పయనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివ రామయ్య, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహ్మద్ హుస్సేన్, వార్డు మెంబర్లు కుమ్మరి సురేష్ బాబు, ప్రసాద్, రహిమాన్, ఎంపీటీసీ పోలూరు వెంకటసుబ్బయ్య,గౌండ బోయ వెంకట సుబ్బయ్య,ప్రిన్స్ టైలర్ బాషా,చిన్న స్వామి,సుదర్శన్, వైసిపి బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని సంగమేశ్వర సర్కిల్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి , 132 వర్ధంతి ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ ఆసియా మారుప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, కార్యదర్శి బాలస్వామి యాదవ్, రాయలసీమ యవసేన అధ్యక్షుడు శీలం శేషు మాట్లాడారు. నారాయణ విద్యా సంస్థలు చైర్మన్ గంజి రాజశేఖర్, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంజాద్ వలి, జెడ్పిటిసి శివ శంకర రెడ్డి, తాలూకా బి.సి. సంఘము నాయకులు రామకృష్ణ, వీరన్న, శ్రీహరి, జీవి రమణ యాదవ్, హరిగౌడ్, లక్ష్మణ సింగ్, వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు పువ్వాడి భాస్కర్, జయకృష్ణ, నాగరాజు, శ్రీనివాసులు, కార్పెంటర్ రమణ, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** స్వేచ్ఛ, సమానత్వం కోసం జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటాలు చేశారని శాసనసభ్యులు తొగురు ఆర్థర్ పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదుతో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి చెరుకుచెర్ల రఘురామయ్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ శుకూర్ , రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి , రాష్ట్ర బి.సి.సంఘం నాయకులు కురుమూర్తి, నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. టిడిపి నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీలా నాయకులు జాకీర్ హుస్సేన్, ఐటీడీపీ అధ్యక్షులు మృతుజావలి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజన్న పాల్గొన్నారు. **పాములపాడు :** మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. బీసీ సంఘం నాయకులు మధుకృష్ణ, శంకర గౌడు, వేణుగోపాల్, శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రదీప్, రమేష్, వెంకటేశ్వర్లు, సునీల్, మేకల రాజశేఖర్, సురేష్, శివ, పెద్దన్న, లింగస్వామి, కేశవ గౌడ్, రాజులు పాల్గొన్నారు. **కోయిలకుంట్ల :** పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెట్ల సరళ పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఉప సర్పంచ్ జి సి ఆర్ సూర్యనారాయణ రెడ్డి, చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, విజయ్, మెట్ల రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. తరువాయి 6వ పేజీలో ..

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

రైతు ద్రోహి వైసిపి ప్రభుత్వం : బిసి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

రైతు ద్రోహిగా వైకాపా ప్రభుత్వం వ్యవహరించి వారి అనుచరులకు మాత్రమే ఇన్పుట్ సబ్సిడీ వంటి వాటిని అందించి అర్హులైన రైతులకు అందించడం లేదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వము అట్టహాసంగా ఆర్భాటంగా ప్రకటనలు మాత్రమే చేస్తూ రైతులను మోసం చేస్తూ కోట్లాది రూపాయలు ప్రకటనలకు ఖర్చు చేస్తుందన్నారు. ఇన్పుట్ సబ్సిడీ గతంలో ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఫీల్డ్ లో వాస్తవాలు తెలుసుకోకుండా ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్టం మొత్తాన్ని కాకుండా జరిగిన నష్టములో 20 శాతం మాత్రమే ఇస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. గతంలో బ్యాంకులో సున్నా వడ్డీతో క్రాప్ లోన్ రెండున్నర లక్ష రూపాయలు ఉండేదన్నారు. ఇప్పుడు లక్ష రూపాయలు మాత్రమేనని నిబంధనలు పెట్టడం జరిగిందన్నారు. కోటి 55 లక్షలు రైతులు ఉండగా 50 లక్షల లోపు రైతులకు మాత్రమే సున్నా వడ్డీ వర్తించే విధంగా నిబంధనలు పెట్టి మోసం చేస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో 13500 రైతు భరోసా ఇవ్వగా, నేడు వైకాపా ప్రభుత్వం7500 రూపాయలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, వల్లంపాడు జగదీశ్వర్ రెడ్డి, కలుగొట్ల గడ్డం నాగార్జున రెడ్డి, కంపమల్ల సుబ్బారెడ్డి, గుల్లదుర్తి పరమేశ్వర రెడ్డి, యగ్గోని విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం అమరనాథరెడ్డి, బిజినవేముల డి హుస్సేన్, పెనుగొండ రాజశేఖర్, కులాయి భాష, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీసీ జనార్దన్ రెడ్డి

లింగ వివక్షకు ఇక ముగింపు

- మొబైల్ ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు తదితర నివారణ అంశాలపై ప్రచార మొబైల్ వాహనం ద్వారా సంపూర్ణ అవగాహన కల్పించాలని, ముగింపు పలకాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, డిఆర్డిఎ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో 'లింగ వివక్షతకు ఇక ముగింపు' మొబైల్ ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటం, బాల్య వివాహాలను అరికట్టడం తదితర అంశాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అనంతరం బాల్య వివాహాల నివారణ అంశాలపై ప్రచురించిన గోడ పత్రికలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, మార్క్ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు ఆవిష్కరించారు.

రామకృష్ణ డిగ్రీ కాలేజ్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సౌత్ జోన్ బ్యాట్మెంటన్ యూనివర్సిటీ టోర్నమెంట్స్‌లో రన్నర్స్‌గా నిలిచిన రాయలసీమ యూనివర్సిటీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్‌కు చెందిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారినిలు ఆకాంక్ష మెట్ట, జాహ్నవి నమ్మి, పి లహరి, ఎస్సార్ ఎస్సార్ ప్రణవిలను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ అభినందించారు. సోమవారం తన ఛాంబర్‌లో క్రీడాకారులను అభినందిస్తూ ఈనెల నవంబర్ 21 నుండి 24వ తేదీ 2022 తేదీన జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జైన్ యూనివర్సిటీ బెంగళూర్ కర్ణాటక రాష్ట్రంలో జరిగిన పోటీలలో రెండవ స్థానాన్ని గెలుపొంది ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు అర్హతను సాధించారు. ఈ పోటీలలో అర్హత సాధించిన క్రీడాకారులు కెలుండియా గేమ్స్‌లో పాల్గొంటారు. ఈ కేలండియా గేమ్స్ పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్లో జరుగనున్న పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ పీజీ కాలేజ్ డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి రామకృష్ణ, డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ జిల్లా కేరళ, అధికారి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలను ఆదర్శంగా నిలపాలి : ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని మేకల బండలో నిర్మిస్తున్న జగనన్న కాలనీని లబ్ధిదారులు త్వరగా నిర్మించుకొని, జిల్లాలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. మౌలిక సదుపాయలు మెరుగు పరిచి తాగునీరు,రహదారులు,కరెంట్ మొదలైన సౌకర్యాలు అందుబాటులో కి తెచ్చి లబ్ధిదారులు గృహాలను త్వరితంగా నిర్మించుకునే విధంగా చూడాలని అన్నారు. ఎంపిడిఒ దస్తగిరి,వైకాపా నాయకులు, కార్యకర్తలు, యస్. ఐ.సుధాకర్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

దివ్యశ్రీ డాక్యుమెంట్ రైటర్ షాప్‌ను ప్రారంభించిన సిద్దార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని అల్లూరు రోడ్ కోట వీధి వైఎస్ఆర్ విగ్రహం సమీపంలో వైసీపీ నాయకులు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కె.వి రమణకు చెందిన నూతన దివ్యశ్రీ డాక్యుమెంట్ రైటర్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి హాజరయ్యారు. పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన షాప్ ను సిద్దార్థ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి , నందికొట్కూరు ఎంపీపీ మురళి కష్ణా రెడ్డి , జూపాడుబంగ్లా మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, శ్రీనంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, మిడ్తూరు మండల సింగిల్ విండో చైర్మన్ తులసి రెడ్డి, కౌన్సిలర్ లు చిన్న రాజు, హమీద్ మియ్యా, అబ్దుల్ రవూఫ్, లాలు ప్రసాద్, వైసిపి నాయకులు ఉస్మాన్ బేగ్, మార్కెట్ రాజు, డి.రమేష్, దాసి కృష్ణా రెడ్డి, లక్ష్మి కాంతారెడ్డి, నబీరసూల్ తదీతరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు సోమవారం నాడు భక్తుల రద్దీ బాగా పెరిగింది. స్వామి అమ్మ వార్లను దర్శించుకునేందుకు అయ్యప్ప భక్తులు, శివ స్వాములు సామాన్య భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాలు కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలోని భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలం రావడం వలన క్షేత్ర పరిధిలోని దేవస్థానం వసతి గదులు, ప్రైవేట్ సత్రాలు అన్ని భక్తులతో నిండిపోయాయి. ఈ విధంగా క్షేత్ర పరిధిలోని ప్రధాన వీధులు అన్నీ కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. దుకాణాలన్నీ వ్యాపారస్తుల తో కిక్కిరిసిపోయాయి. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు. రెండు , మూడు గంటలు సమయం పడుతుందని భక్తులు తెలిపారు. భక్తులు అధికంగా ఉండడం వలన స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు మూడు విధాలుగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని పరిపాలనా భవనం లో పనిచేసే సిబ్బంది కూడా ప్రత్యేక డ్యూటీలు కేటాయించడం జరిగిందని తెలిపారు.

కవి సమ్మేళనంలో నంద్యాల రచయితకి ప్రశంశలు

ప్రజాశక్తి - నంద్యాల

ఆదివారం సాయంత్రం రవింద్రభారతిలో ధార్మిక జన మోర్చా తెలంగాణ వారు నిర్వహించిన కవి సమ్మేళనంలో నంద్యాల జమాఆతె ఇస్లామీ హింద్ అధ్యక్షులు, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ సమద్ "సద్భావన" అంశంపై కవిత వినిపించి ప్రశంశలు అందుకున్నారు. ధార్మిక జన మోర్చా సమన్వయకర్త సాదిక్ అహమ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా. నాళేశ్వరం శంకరం, ప్రముఖ కవి, అధ్యక్షులు తెలంగాణ రచయితల సంఘం, కాళారత్న బిక్కి కృష్ణ సుప్రసిద్ధ కవి, విమర్శకులు, సినీ గేయ రచయిత, అధ్యక్షులు నవ్యాంధ్ర రచయితలు సంఘం, డాక్టర్ మంగళ మక్కపాటి, కవయిత్రి, రచయిత్రి, ఫాదర్ అనంతయ్య సెక్రటరీ టీసీబీసి, ప్రమోద్ జైన్, జైన్ సేవా సంఘం, చలనానికి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆ.ప్ర రచయితలు సంఘం రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు, కవయిత్రులు దూరం ప్రాంతాల నుండి వచ్చి సద్భావన, దేశ ఐక్యత పై తమ కవితలు వినిపించారు. మొహమ్మద్ అబ్దుల్ రషీద్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రపంచంలో స్తంభనలు సంభవించినపుడు ముందుగా స్పందించే వారు కళాకారులు, కావులే అన్నారు. నేడు మనదేశంలో అడుగంటుచున్న లౌకిక వ్యవస్థ లో, మతతత్వ విలయ తాండవాన్ని వెలవరిస్తు కవులు తమ కలాలను కదిలించాలని కోరారు. బిక్కి కృష్ణ సమద్‌ను అభినందిస్తు త్వరలో కవితా సంపుటిని తీసుకుని రావాలని కోరారు. సమద్ తన సాహిత్యాభిలాషతో గత మూడు దశాబ్దాలుగా గీటురాయి పత్రికలో కథలను రాస్తూ, పలు పత్రికల కు కవితలు రాస్తూ పలు సంస్థలచే పురస్కారాలు అందుకున్నారు. సమద్ మాట్లాడుతూ తన రచనలు సంపుటీగా తీసుకుని రానున్నట్లు తెలిపారు.

టిడిపి నేత రాధాకృష్ణకు మాతృవియోగం

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు రాధాకృష్ణ తల్లి వెంకట సుబ్బమ్మ సోమవారం రంగాపురంలో తన స్వగృహంలో మరణించారు. విషయం తెలుసుకున్న డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, బేతంచెర్ల మండలం కన్వీనర్ ఉన్నం యల్ల నాగయ్య, రంగాపురం గ్రామం చేరుకొని వెంకటసుబ్బమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లి గోవిందు, మౌలాలి మద్దిలేటి,డోన్ బీసీ సెల్ కార్యదర్శి రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించండి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని రైతులకు నిస్వార్థంగా మెరుగైన సేవలు అందించాలని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో సోమవారం ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, చైర్మన్‌గా గంధం వీర రాఘవరెడ్డి, వైస్ చైర్మన్‌గా పిక్కిలి నరహరితో పాటు 18 మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ వరకు రైతులకు చెప్పిన విధంగా చేస్తున్న ప్రభుత్వం వైసిపినే అన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

నియోజకవర్గంలోని రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డిల ఆశీస్సులతో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తానని నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి అన్నారు. మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల లు ఇరువురు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులు రెండు పంటలు సాగు చేసుకునేలా రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నార న్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గంగుల కుటుంబానికి వీర విధేయుడుగా అంటూ వారి యొక్క సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పుట్లాలమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, గంగుల సుదర్శన్ రెడ్డి, నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్ .వి జగన్ మోహన్ రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, కర్రా హర్షవర్ధన్ రెడ్డి, ఆళ్లగడ్డ మండల పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి, అబ్దుల్ సలాం,సింగం వెంకటేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి కిషోర్ రెడ్డి, ఆరు మండలాల మండల అధ్యక్షులు, జడ్పిటిసిలు, సర్పంచులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం

మాజీ ఎంపి గంగులను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్

నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు, గ్రేటర్ రాయలసీమ నాయకులు గంగుల ప్రతాపరెడ్డిని సోమవారం ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన చైర్మన్ గంధం రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక ప్రతాప్ థియేటర్ సమీపంలో ఉన్న కార్యాలయం వద్దకు వెళ్లి గంగులకు పూలమాల వేసి, బొకే ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి గంగుల మాట్లాడుతూ గంధం రాఘవరెడ్డి కుటుంబం మూడు తరాల నుండి మా కుటుంబంతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నదన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గంధం రాఘవరెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని రైతుల సంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం రాఘవరెడ్డి పనిచేయాలన్నారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తన వంతు సహకారం అందిస్తామని సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గంధం రాఘవరెడ్డి మాట్లాడుతూ తనకు సముచిత స్థానం కల్పించిన గంగుల కుటుంబానికి తాను విదేయుడనని, వారి సలహాలు సూచనలతో మార్కెట్ యార్డ్ అభివద్ధికి రైతుల సంక్షేమం కోసం కషి చేస్తానన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరహరి కూడా మాజీ ఎంపి గంగులను కలవడం జరిగింది.

చెంచు చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు చెంచుగూడెంలలో నిర్వహించినట్లు కొత్తపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మల్లయ్య నాగన్న తెలిపారు. సోమవారం కొత్తపల్లి మండలంలోని పలు చెంచు గూడెంలలో కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రమఠం ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే చెంచుగూడెంలలో ఉన్న చెంచు చిన్నారులకు నోట్ పుస్తకాలు, పలకలు, పండ్లు, బిస్కెట్లు ఇవ్వడం జరిగింది. ముసలమడుగు దళిత కాలనీలో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వేల్పుల ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలను చెంచు గిరిజనుల మధ్య కొత్తపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. చెంచు గిరిజనుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరపడం సంతోషంగా ఉందన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పలువురు చెంచు గిరిజనులు ఉన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన ఇమామ్ హుసేన్ (50) కర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు సోమవారం పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మద్దూరు గ్రామానికి చెందిన ఇమామ్ హుసేన్ కు రెండు నెలల క్రితం పక్షవాతం రావడంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 26న తన పొలంలో క్రిమి సంహారక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకులు చాగలమర్రి పట్టణంలోని కేరళ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకై కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

భూ కబ్జా దారులను శిక్షించాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

సంజీవ రాయుడుకు చెందిన పంట పొలాన్ని అక్రమ పద్ధతిలో ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి అని సిపిఐ జిల్లా కార్యదర్శి యన్. రంగ నాయుడు పేర్కొన్నారు. నంద్యాల మండల పరిధిలోని చాబోలు గ్రామ రైతు సంజీవరాయుడు వారసత్వం ద్వారా సర్వేనెంబర్ 261 చెందిన పంట పొలాన్ని భూస్వామి కత్తి మదు గోపాల్ రెడ్డి తన బినామీ అయిన శీలం రఘునాథరెడ్డి పేరుమీద తప్పుడు దస్తావేజులతో రెవెన్యూ అధికారులతో కుమ్ముక్కుపోయి అక్రమంగా రైతు కుటుంబీకులపై తప్పుడు కేసులు నమోదు చేసి, వారిని వేధిస్తున్న సత్తి.మధు గోపాల్ రెడ్డిపై జిల్లా రెవెన్యూ పోలీస్ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి రైతుకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫక్రుద్దీన్ సోమవారము డిమాండ్ చేశారు. చాబోలు గ్రామ శివారులో అక్రమంగా ఆక్రమించిన రైతు సంజీవ రాయుడు పంట పొలాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు సిపిఐ జిల్లా సహాయ.కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. వారి కుటుంబీకులతో కలిసి భూ స్వామి ఆక్రమించిన పంట పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంజీవరాయుడు కుటుంబానికి వేధిస్తున్న సత్తి మధు గోపాల్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు చేపట్టి న్యాయం చేసి రైతు కుటుంబానికి ఆదుకోవాలని కోరారు.

దేవాలయం నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కోటకొండ గ్రామంలో దళిత వాడలో చెన్నకేశవ స్వామి దేవాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. దేవాలయానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు. సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీనివాసులు, జిల్లా దేవాలయల ప్రముఖ శ్రీమతి ఇందిరా దేవి, సబ్ డివిజన్ కన్వీనర్ శ్రీనివాసులు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ శివప్రసాద్, కోటకొండ ఎంపిటిసి భగవాన్, మండల సహా కన్వీనర్ జయసింహుడు, గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు మెదకుర్తి సత్యమ యా,చౌటపల్లె నాగకిట్టు, బాలుడు, ముత్యాలు, చెన్నయ్య, జజ్జరి రమేష్,బాల లింగ, మధు, వెంకటపతి, సత్యం,బోడ ప్రసాద్ పాల్గొన్నారు.

దేవలయానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

డిసెంబర్ 1నసామాజిక తనిఖీపై బహిరంగ చర్చా వేదిక

ప్రజాశక్తి - రుద్రవరం

డిసెంబర్ 1వ తేదీన సామాజిక తనిఖీపై బహిరంగ చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఉపాధి ఏపీఓ ప్రతాప్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈనెల 24 నుంచి 29 వరకు మండలంలోని 20 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన పలు అభివృద్ధి పనులపై 15, 16సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించ నిర్వహిస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని బండి ఆత్మకూరు పార్లపల్లె గ్రామాల మధ్యన పిల్ల కాలువ సత్రం వద్ద సోమవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో కమల్ బాష (20) అనే యువకుడు మరణించాడు. ఎస్సై బాబు వివరాల మేరకు.. వెలుగోడు నుండి నంద్యాల వైపు బైక్‌పై తన స్నేహితుడితో కలిసి నంద్యాలకు వెళుతుండగా పిల్ల కాలువ టర్నింగ్ వద్ద నంద్యాల నుండి వెలుగోడు వస్తు బైక్‌ను ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన కమల్ బాషా స్నేహితుడిని 108 వాహనం ద్వారా నంద్యాల క్రిటికల్ కేర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కమల్ బాష మృతి చెందినట్లు ధృవీకరించడంతో నంద్యాల సర్వజన ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆన్లైన్లో తప్పును తొలగించండి

ప్రజాశక్తి - పాములపాడు

జూటూరు గ్రామానికి చెందిన జి రాముడు అనే రైతు లెగిసెట్టి కృష్ణమూర్తి నుండి ఎ 3. 11 సెంట్లు పొలం కొన్నారని ఆన్లైన్లో తనపేరు అమ్మిన వ్యక్తి పేరు రెండు ఉన్నాయని అమ్మిన వ్యక్తి పేరును తొలగించాలని సోమవారం స్పందనలో రైతు రాముడు దరఖాస్తు వచ్చినట్లు తహశీల్దార్ రత్న రాధిక తెలిపారు.

చెత్త సంపద కేంద్రాలను త్వరగా పూర్తి చేయలి : ఎపిడి

ప్రజాశక్తి - పగిడ్యాల

చెత్త సంపద కేంద్రాలను నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయించాలని ఎపిడి అన్వరాబేగం అన్నారు. సోమవారం మడలంలోని సంకిరేణిపల్లే,పగిడ్యాల గ్రామాలోని ఆమె పర్యటించారు. సంకిరేణిపల్లే గ్రామం రహదారి రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలను, చెత్త సంపద కేంద్రం నిర్మాణం పనులను పరిశీలించారు. పగిడ్యాల గ్రామంలో చెత్త సంపద కేంద్రం నిర్మాణానికి స్థలం పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ కార్యలయంలో అధికారులతో సమిక్ష సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడారు. సర్పంచులతో చెత్త సంపద కేంద్రలను త్వర పూర్త చేసే విదంగా చర్యల చేపట్టాలన్నారు. నాటి మొక్కలు వంద శాతం బ్రతికేట్లు చూడలన్నారు. ఉపాధి కూలిలను పెంచలన్నారు. ప్రతి కూలి పని కల్పిండపై ప్రతేక శ్రద్ధ తీసుకోవలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ,ఇఒఆర్‌డి పుల్లయ్య, ఎపిఒ మద్దిలేటి,ఇసి ఆశోక్,క్లాస్టర్ టిఎ స్వాములు, టిఎ శ్రీకాంత్, వసుంధర,ఎఫ్ఎలు పాల్గొన్నారు.

వాలంటరీ పోస్టులు భర్తీ

బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టులను ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేసినట్లు ఎంపీడీవో వాసుదేవగుప్త సోమవారం తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఈనెల 29వ తేదీ ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలని ఆయన కోరారు.

అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కొండమా యపల్లె గ్రామ ంలో సోమ వారం అంగన్వాడి భవన నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యువ నాయకుడు సింగతల మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడు పథకం కింద కొత్త అంగన్వాడి భవన నిర్మాణం కోసం రూ 13.50 లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా కొత్త భవన నిర్మించేందు కు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించమ న్నారు. గ్రామ సర్పంచ్ సింగతల జీ వర్ధన్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, అంగన్వాడి కార్యకర్త తిరుపాలమ్మ, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న నాయకులు

క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

విజ్ఞానంతోనే సమాజ అభివృద్ధి

ప్రజాశక్తి - బనగానపల్లె

విజ్ఞానంతోనే సమాజానికి సాధ్యమని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. దస్తగిరి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన సైన్స్ ఉపాధ్యాయులు డి నాగరాజు, శ్రీరామచంద్రమూర్తి బి .మాధవ స్వామి, కృష్ణారెడ్డి, అగస్త్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ వెంకటరాముడుల ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు, బిఈడి శిక్షణ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు కనబరిచిన ప్రదర్శనను తిలకించిన ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు. కొత్త రకం ప్రదర్శనలను తిలకించి విద్యార్థులు విజ్ఞానాన్ని పొందారు. విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు దస్తగిరి ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలల స్థాయి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు విద్యార్థుల్లో సజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఈ ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాగంటప్ప, ప్రసాద్ రెడ్డి, హనీఫ్, బాల పుల్లయ్య, జరీనా బేగం, సత్య వేదం ,వరలక్ష్మి,వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

పద్మావతి నగర్ నందు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నంద్యాల ప్రాంతీయ కార్యాలయం నూతన భవనంను బ్యాంక్ ఛైర్మన్ రాకేశ్ కశ్యప్, నంద్యాల ప్రాంతీయ కార్యాలయ రీజనల్ మేనేజర్ పి ఎస్ నవీన్ కుమార్ సోమవారం ప్రారంభించారు. బ్యాంక్ ఛైర్మన్ రాకేశ్ కశ్యప్ మాట్లాడారు. రీజనల్ మేనేజర్ పిఎస్ నవీన్ కుమార్, చీఫ్ మేనేజర్ డి.థావర్య నాయక్ , సీనియర్ మేనేజర్లు పాల్గొన్నారు.

క్రీడల్లో నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తేవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

క్రీడల్లో ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే కాటసానిని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో నియోజకవర్గం స్థాయి నుండి జిల్లా స్థాయిలో పోటీలకు ఎంపికైన వాలీబాల్ క్రీడాకారుల కు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ ఘనపరిచే పథకాలు సాధించి నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. క్రీడాకారులకు ఏ అవసరం వచ్చినా తనను కలవాలన్నారు. కోచ్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రోత్సాహం ఇస్తే జాతీయస్థాయిలో కూడా క్రీడాకారులను తీర్చి దిద్దుతా మని తెలిపారు. ఈనెల 29 తేదీన నంద్యాల్లో నిర్వహించే జిల్లాస్థాయి జగనన్న క్రీడా సంబరాలలో క్రీడాకారులు

సిఐటియు నూతన ఆత్మకూరు పట్టణ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

సిఐటియు నూతన ఆత్మకూరు పట్టణ కమిటీని ఎన్నుకు న్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం పేర్కొన్నారు. సిఐటియు పట్టణ రెండవ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణదీర్, మల్లయ్య, భారతి, రఫీ, సుబయ్య, సహాయ కార్యదర్శులు మంజుల, బేగం బి, నాగన్న, శివకుమార్, సుబ్బయ్య, నాగేశ్వరావు, కోశాధికారి నారాయణమూర్తి, కమిటీ సభ్యులు ఇస్మాయిల్, సురేంద్ర, నబిసా, ప్రసాద్, కలిముల్లా, రైట్ బాషా పుల్లయ్య, హుస్సేన్ బాష, అంబయ్య, రమిజాబి, ప్రభావతి, సులోచన, లక్ష్మీదేవి, కో ఆప్షన్ ఇద్దరుతో కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు రజాక్, రామ్ నాయక్ మాట్లాడుతూ నివాస ప్రాంతాలలో కృషి పెంచి, కార్మిక వాడలో యూనియన్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా షాపు గుమస్తాలు, పెట్రోల్ బంకు కార్మికులు, ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్స్, టీచర్స్, ప్రైవేట్ హాస్పిటల్స్, మాల్స్ ఫంక్షన్లకు వంటలు వండే కార్మికులను, ఇంటి పని వారాలను సంఘంలోకి తీసుకొని రావడానికి కృషి చేయాలని, పట్టణంలో ఆటో, భవనం, చిన్న వ్యాపారస్తుల కార్మికులపై కేంద్రీకరించి పని చేయాలన్నారు. కొత్తగా వస్తున్న రంగాలలో నాయకత్వాన్ని అభివృద్ధి చేసేందుకు స్టడీ సర్కిల్స్, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఈ మహాసభలో రానున్న కాలంలో వీటి అమలుకు కృషి చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు.

ఎమ్మెల్సీ ఓట్ల జాబితాలో బోగస్ ఓట్లు తొలగించండి : ఎస్టీయు

ప్రజాశక్తి - చాగలమర్రి

తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలోని బోగస్ ఓట్లను తొలగించాలని చాగలమర్రి మండల ఎస్టీయూ అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మునయ్యలు కోరారు. చాగలమర్రి పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విజయ్ కుమార్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తేన్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లు, జీతాలకు సంబంధించిన అక్విటెన్స్ రిజిస్టర్లు, ఎంప్లాయ్ ప్రావిడంట్ ఫండ్ వివరాలు తదితర వాటిని పరిశీలించాలన్నారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పై వాటిలో వేటిని కూడా పరిశీలిండచకుండా సర్టిఫికెట్లపై ధ్రువీకరిస్తూ సంతకాలు పెట్టడంతో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని భావిస్తున్నామన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లను తొలగించి , అందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్టియు నాయకులు సాంకేతిక కమిటి రాష్ట్ర కన్వీనర్ నాగేంద్ర,రాష్ట్ర కౌన్సిలర్లు శివశంకర్,జయరాజ్,ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాధర్,అంబటి రాజశేఖరరెడ్డి, ఉస్మాన్,సురేషప్ప,శ్రీను,నరసింహులు,సుబ్బారావు ,మైఖెల్, నాగరాజు, వెంకటరాముడు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగంతో రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి - మహానంది

పంట కోత ప్రయోగం రైతులకు ఉపయోగమని మండల వ్యవసాయ శాఖ అధికారి బి. నాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె, తమ్మడపల్లె, బొల్లవరం గ్రామాలలో వరి పంటల పైన డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకము కింద వరి పంటలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగాలలో తమ్మడపల్లె గ్రామంలో 25 చదరపు మీటర్ల లో పంటకోత ప్రయోగం చేయగా 10 కేజీల 450 గ్రాములు రావడం జరిగింది అని తెలిపారు. బొల్లవరం గ్రామంలో 25 చదరపు మీటర్లలో 11 కేజీల 930 గ్రాములు రావడం జరిగినది. గాజులపల్లె గ్రామంలో వ్యవసాయ అధికారి బి. నాగేశ్వరరెడ్డి పంటకోత ప్రయోగాన్ని తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. రైతు శ్రీనివాసులు పొలంలో మొదటి ప్రయోగంలో 25 చదరపు మీటర్ల లో పంట కోత ప్రయోగం చేయగా 19 కేజీల 8 వందల గ్రాములు రావడం జరిగినది. ఈ పంట కోత ప్రయోగాలలో ఒక గ్రామంలోని నాలుగు ప్రయోగాలలో వచ్చిన దిగుబడుల సరాసరి ఆధారంగా పంట బీమా ను ప్రభుత్వం వారు నిర్ణయించడం జరుగుతు ందన్నారు. మండల వ్యవసాయ అధికారి బి నాగేశ్వరరెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారులు పల్లవి, చంద్రశేఖర్, మధు, ఎస్బిఐ ఇన్సూరెన్స్ డివిజనల్ కోఆర్డినేటర్ అరుణ్, ఇన్సూరెన్స్ వెండర్ చంద్ర బోస్, రైతు శ్రీనివాసులు పాల్గొన్నారు .

లింగ వివక్షతకు వ్యతిరేకంగా చైతన్యం చేయాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

లింగ వివక్షతకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసిన బాధ్యత అందరిపై ఉన్నదని ఆత్మకూరు ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. సోమవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో అధ్యక్షతన లింగ వివక్షత కు ముగింపు అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కుటుంబంలో ఆడ, మగ పిల్లలను సమానంగా పెంచాలన్నారు. స్కూల్లో ఆడపిల్లల కు అవగాహన కల్పించి లింగ వివక్షత లేని సమాజాన్ని తయారు చేయాలి అన్నారు. ఏరియా పుల్లయ్య మాట్లడుతూ ఈ కార్యక్రమం నెల రోజుల పాటు జరుగుతుందని, మండల స్థాయిలో గ్రామ పంచాయతీ స్థాయిలో జరుగుతుందని తెలియజే సారు. ఈ కార్యక్రమము పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమ ములో ఎంఈఓ జానకిరామ్, ఏపిఎం పుల్లయ్య, ఉమామహేశ్వరి, ఏపీవో నాగమ్మ, డాక్టర్ పవన్ కుమార్, ఐసీడీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మోహన్ కుమార్

తాగునీటి సమస్యకు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ 3.06 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంక్‌లను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో రవ్వలకొండ మీద రూ.1 కోటి 53 లక్షలతో 2 లక్షల 50 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ నూతన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే పట్టణంలో ఎన్జీవోస్ కాలనీలో 1 కోటి 53 లక్షల రూపాయలతో 2 లక్షల 50 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి త్వరలో భూమి పూజ చేస్తామని తెలిపారు. పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాను దష్టిలో ఉంచుకొని ఐదు లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి పట్టణ ప్రజల తరఫున ఎమ్మెల్యే కాటసాని కృతజ్ఞతలు తెలిపారు. బనగానపల్లె పట్టణంలో యాగంటి పల్లె రహదారి నుంచి జిఎం టాకీస్ వరకు 8 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టడమే కాకుండా, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. పట్టణంలో త్వరలోనే జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పూర్తయిన వెంటనే ఇంటింటికి కుళాయిల ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పట్టణంలో 24 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణం కూడా పూర్తి అయిందని త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి వైసిపి పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, పట్టణ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ ,ఎంపీటీసీ సభ్యులు పోలూరు వెంకటసుబ్బయ్య, వార్డు మెంబర్లు సురేష్ బాబు, ప్రసాద్, ఎంపీడీవో శివరామయ్య, రూరల్ వాటర్ స్కీమ్ డివిజనల్ ఇంజనీర్ ఉమాకాంత్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సాయికృష్ణ, గ్రామపంచాయతీ ఈవో ఖలీల్, వైసిపి నాయకులు ఈసారి ఎల్లయ్య, ఖాసిం పాల్గొన్నారు.

మంచినీటి నిర్వహణ సక్రమంగా నిర్వహించండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండల పరిధిలోని గ్రామాలలో,మంచినీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో సుబ్బరాజు సోమవారం సూచించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బరాజు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిడివో కార్యాలయం 2/12/2022 వ తేదీ శుక్రవారం నిర్వహించు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శానిటేషన్,మంచినీటి సరఫరా,మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ,రిపైర్స్,2022-2023 ఆర్థిక సంవ్సరానికి ఇంటిపన్నులు, ఇతర పన్నుల వసూళ్ల చేపట్టుట, తదితర అంశాలపై ఆయన పలు సూచనలు చేశారు.

మహోన్నతుడు మహాత్మా జ్యోతి రావు పూలే

5వ పేజీ తరువాయి..

డోన్ : ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ మహిళా ఐక్య వేదిక డోన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు మహిళా ఐక్య వేదిక డోన్ మండల అధ్యక్షురాలు వనం.లక్ష్మి,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు అకుతోట పద్మలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమానాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్య వేదిక సభ్యులు వీణ,షారిఫా తదితరలు పాల్గొన్నారు. పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, **సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో..** ధర్మవరం గ్రామంలో ఉన్నత పాఠశాల ఆవరణలో పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగనాయకులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రాజశేఖర్, రాఘవేంద్ర పాఠశాల హెడ్మాస్టర్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ పూలే అని సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల పట్టణములోని తన కార్యాలయములో జ్యోతి రావు పూలే కు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. **చాగలమర్రి :** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ సల్లా నాగరాజు మండల కేంద్రమైన సీమంధ్ర బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టైలర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** మండలంల కేంద్రంలోని తెలుగుపేటలో శ్రీ లింగమయ్య స్వామి గుడి ఆవరణంలో పెద్దలు పెదరాయుడు, సీతమ్మ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మంగలి బాల వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. పెదరాయుడు, పెద్ద మల్లయ్య, సీతమ్మ, పెద్ద లింగమయ్య, సర్వయ్య, చిలకల లింగమయ్య పాల్గొన్నారు.



కోయిలకుంట్ల లో..

శిరివెళ్ల లో..

డోన్‌లో..